ప్రజాగళం విజయవంతం

గాజువాక సభకు పోటెత్తిన జనం

చంద్రబాబు ప్రసంగానికి అనూహ్య స్పందన

విశాఖ ఉక్కును కాపాడతామనగానే హర్షధ్వానాలు

సీపీ నేతృత్వంలో భారీ బందోబస్తు

గాజువాక, ఏప్రిల్ 14: పాత గాజువాక జంక్షన్‌లో ఆదివారం రాత్రి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు పాల్గొన్న ప్రజాగళంసభ విజయవంతమైంది. పాత గాజువాక కూడలి నుంచి వంటిల్లు జంక్షన్ వరకూ గల ప్రాంతం జనంతో కిటకిటలాడింది. అనుకున్న సమయం కంటే సుమారు గంట ఆలస్యంగా చంద్రబాబునాయుడు వచ్చారు. అయినా జనం ఆయన కోసం వేచి ఉన్నారు.

గాజువాక అనగానే టీడీపీ, జనసేనకు పట్టున్న ప్రాంతం. ఈ రెండు పార్టీలతో పాటు బీజేపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. సభలో చంద్రబాబునాయుడు పలు అంశాలను ప్రస్తావించినప్పుడు హర్షధ్వానాలు చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకుంటామన్నప్పుడు కార్మికులు, నిర్వాసితులు చప్పట్లు కొట్టారు.

చంద్రబాబు సభా ప్రాంగణానికి రాత్రి 7.04 గంటలకు వచ్చారు. తొలుత గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు, తరువాత విశాఖపట్నం ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ ప్రసంగించారు. తరువాత చంద్రబాబు 7.17 గంటల నుంచి సుమారు గంటపాటు మాట్లాడారు. కాగా సభకు నగర సీపీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో అధికారులు పెద్దఎత్తున బందోబస్తు ఏర్పాటుచేశారు. సభా ప్రాంగణానికి సమీపంలో గల పెద్ద భవంతి టెర్రస్ పైనుంచి సీపీ స్వయంగా పర్యవేక్షించారు. అయితే చంద్రబాబు ప్రసంగం ప్రారంభించిన ఆరేడు నిమిషాల తరువాత కొందరు ఆగంతకులు రాయి విసరడంతో సభలో కలకలం రేపింది. అది చంద్రబాబు మాట్లాడుతున్న వాహనానికి ముందు ఏర్పాటుచేసిన బారికేడుకు తగిలింది. రాయి విసిరిన వ్యక్తులను పట్టుకునేందుకు పోలీసులు పరుగున వెళ్లినా ఫలితం లేకపోయింది.

గాజువాక సభలో చంద్రబాబుపై రాయితో దాడి



- వార్త మెయిన్‌లో



గాజువాక ప్రజాగళం సభకు హాజరైన అశేష జనం



ప్రజాగళం సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబునాయుడు

ఉక్కును కాపాడుకుంటాం

నాలుగేళ్ల క్రితం అందరం కలిసి ఢిల్లీ వెళదామన్నా జగన్మోహన్‌రెడ్డి వైపు నుంచి కనీస స్పందన లేదు

- అగనంపూడి టోల్‌గేటు ఎత్తేస్తాం
- యారాడ వద్ద మత్స్యకారుల కోసం జెట్టీ
- ఉత్తరాంధ్ర అంటే నాకు ప్రత్యేక అభిమానం
- విశాఖను ఆర్థిక రాజధానిగా చేసేందుకు ప్రణాళికలు వేశా
- నగరాన్ని మేము పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు యత్నిస్తే... జగన్ గంజాయి కేంద్రంగా మార్చారు
- మిలినియం టవర్ కడితే దానిని మూసేశారు
- రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాడే వ్యక్తి పవన్‌కల్యాణ్
- దేశాభివృద్ధికి నరేంద్రమోదీ కృషి
- మా జెండాలు వేరైనా ఎజెండా ఒక్కటే
- సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయం
- విశాఖ ఎంపీ, ఏడు అసెంబ్లీ సీట్లు గెలుస్తున్నాం
- గాజువాక ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు

విశాఖపట్నం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల తరువాత అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రుల హక్కుగా భావించే విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకుంటామని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఆదివారం రాత్రి పాత గాజువాక జంక్షన్‌లో జరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడుతూ సుమారు 23 ఏళ్ల క్రితం అప్పటి ప్రధాని వాజపేయి సాయంతో కష్టాల్లో ఉన్న ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకున్నామని గుర్తుచేశారు. నాలుగేళ్ల క్రితం ప్రైవేటీకరణ ప్రతిపాదన వచ్చినప్పుడు...సీఎం నాయకత్వంలో అందరం కలిసి ఢిల్లీ వెళదామని ప్రతిపాదించానని, కానీ జగన్మోహన్‌రెడ్డి నుంచి కనీస స్పందన లేదన్నారు. అప్పుడు స్పందించని జగన్‌కు ఇప్పుడు ఓటు అడిగే హక్కు ఉందా?...అని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. గాజువాకతో పాటు జిల్లా ప్రజలకు ఇబ్బందిగా ఉన్న అగనంపూడి టోల్‌గేటును ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు. గంగవరం పోర్టుతో ఉపాధి కోల్పోయిన దిబ్బపాలెం మత్స్యకారులకు యారాడ వద్ద జెట్టీ నిర్మిస్తామని భరోసా ఇచ్చారు.

ఉత్తరాంధ్ర అంటే తనకు చాలా అభిమానమని చంద్రబాబునాయుడు అన్నారు. విశాఖను ఆర్థిక రాజధానిగా, ... మిగతా 6వ పేజీలో



ప్రజాగళం సభలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు. చిత్రంలో ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు ఉన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. దేశానికి ఆయన చేసిన సేవలను నాయకులు, అధికారులు కొనియాడారు. అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఫీజు పరేషాన్

ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంలో మార్పులతో విద్యార్థుల అవస్థలు



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

నగర పరిధిలోని దొండపర్తి ప్రాంతంలో ఉంటున్న రామ్ వెంకటకృష్ణ ఓ ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలో ఫైనలియర్ చదువుతున్నాడు. కొద్దిరోజుల్లోనే కాలేజీ నుంచి రిలీవ్ అవుతుండడంతో ఈలోగా ఫీజు బకాయిలు చెల్లించాలని యాజమాన్యం షరతు పెట్టింది. ప్రభుత్వం 'విద్యా దీవెన' డబ్బులు తమకు ఇవ్వలేదని చెప్పినా వినలేదు. ఫీజు బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే ఫైనల్ సెమిస్టర్ పరీక్షలకు, ప్రాజెక్టు వర్క్‌కు అనుమతిస్తామని స్పష్టంచేసింది. అధికారులకు చెప్పినా ప్రయోజనం లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో వెంకటకృష్ణ తల్లిదండ్రులు అప్పు చేసి ఫీజు చెల్లించాల్సి వచ్చింది.

...ఒక్క వెంకటకృష్ణే కాదు. గడిచిన నాలుగేళ్లుగా జిల్లాలో వేలాది మంది విద్యార్థులు ఇదే పరిస్థితిని ఎదుర్కొన్నారు. 'విద్యా దీవెన' పేరుతో వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విధానాన్ని సక్రమంగా అమలు చేయకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇబ్బందిపడుతున్నారు. నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను ఉచితంగా అందించే ఉద్దేశంతో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని రెండు దశాబ్దాలుగా ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ఈ విధానంలో ప్రైవేటు కళాశాలల్లో చదువుకునే విద్యార్థుల ఫీజును యాజమాన్యాలకు ప్రభుత్వమే చెల్లిస్తూ వస్తోంది. ఏ ప్రభుత్వం ఉన్నా ఈ పథకంలో మార్పులు చేయలేదు.

- గతంలో కాలేజీలకు నేరుగా చెల్లింపు
- వైసీపీ వచ్చాక మార్పు... 'జగనన్న విద్యా దీవెన' ప్రారంభం
- విద్యార్థుల తల్లి ఖాతాకు డబ్బులు జమ చేస్తామని ప్రకటన
- అవి సక్రమంగా అందకపోవడంతో ఇబ్బందులు
- బకాయిలు కట్టకుంటే పరీక్షలకు అనుమతించబోమంటున్న యాజమాన్యాలు
- అప్పోసొప్పు చేసి కట్టాల్సిన పరిస్థితి
- వసతి దీవెనలోనూ కత్తెర

అయితే, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కాలేజీలకు నేరుగా ఫీజులు చెల్లించే విధానానికి స్వస్తి చెప్పింది. 'జగనన్న విద్యాదీవెన' పేరుతో 2020-21 విద్యా సంవత్సరం నుంచి ఫీజులను విద్యార్థి తల్లి అకౌంట్‌కు జమ చేయడం ప్రారంభించింది. వారు ఆ డబ్బును డ్రా చేసి కళాశాలలకు చెల్లించాల్సి ఉంటుంది. విద్యార్థుల తల్లుల ఖాతాల్లో డబ్బులు వేయడం వల్ల రాజకీయంగా తమకు ప్రయోజనం ఉంటుందని అధికార పార్టీ భావించింది. అయితే, ఈ నూతన విధానం విద్యార్థులకు అనేక చిక్కులు తెచ్చి పెట్టింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం ఉన్నప్పుడు కాలేజీలకు ప్రభుత్వం ఫీజులు చెల్లించిందా?, లేదా?...అనే విషయంతో విద్యార్థులకు సంబంధం ఉండేది కాదు. విద్యార్థుల వద్ద యాజమాన్యాలు ఫీజుల ప్రస్తావన తెచ్చేవి కాదు. చెల్లింపుల్లో ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం, కళాశాలల యాజమాన్యాలు చూసుకునేవి.

జమ చేయకపోయినా..విద్యార్థులు చెల్లించాలి

కాలేజీకి చెల్లించాల్సిన ఫీజును ఏడాదికి నాలుగు విడతల్లో విద్యార్థుల తల్లి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని వైసీపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకాన్ని ప్రారంభించిన తొలి విద్యా సంవత్సరమైన 2020-21లో మాత్రమే దీనిని పక్కాగా అమలు చేసింది. నాలుగు విడతలు చెప్పినట్టుగా జమ చేసింది. ఆ తరువాత విద్యా సంవత్సరం నుంచి ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ... మిగతా 6వ పేజీలో

లేట్ నైట్ విమానాలు ఏవీ?



- హైదరాబాద్, ఢిల్లీకే ప్రాధాన్యం
- ముంబై, బెంగళూరు, చెన్నైలకు కూడా మంచి డిమాండ్

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖపట్నం విమానాశ్రయంలో ప్రస్తుతం 24/7 ఆపరేషన్లు జరుగుతున్నాయి. రన్‌వే రీ సర్ఫేసింగ్ పనులు పూర్తి కావడం, వేసవి సీజన్ కూడా మొదలవ్వడంతో విమాన సంస్థలు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి కొత్త షెడ్యూల్‌తో సర్వీసులు నడుపుతున్నాయి. గతంలో నేవీ అధికారులు రాత్రిపూట విమాన రాకపోకలపై ఆంక్షలు విధించేవారు. రాత్రి పది గంటల తరువాత స్లాట్ కోరితే టైమింగ్స్ మార్చుకోవాలని, ఖాళీ స్లాట్లు చాలా ఉన్నాయని చెప్పేవారు. దాంతో అంతర్జాతీయ సర్వీసులకు తప్ప దేశీయ విమానాలకు లేట్‌నైట్ రాకపోకలకు అవకాశం ఉండేది కాదు. ఇప్పుడు 24/7 ఆపరేషన్లు జరుగుతుండడంతో డిమాండ్ ఉన్న నగరాలకు లేట్ నైట్ విమానాలు వేయాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్, ఢిల్లీ నగరాలకు మాత్రమే రాత్రి ఎనిమిది గంటల తరువాత ప్రయాణించే అవకాశం ఉంది. ఈ విమానాల్లో రాత్రి పది గంటలకు ఆయా నగరాలకు చేరుకుంటే...అక్కడి నుంచి అర్ధరాత్రి సమయాన ఏ దేశం అంటే ఆ దేశానికి వెళ్లడానికి వీలు కలుగుతోంది. ఇదేవిధంగా దేశ ఆర్థిక రాజధానిగా పేరొందిన ముంబైకి, టెకీ నగరంగా గుర్తింపు పొందిన బెంగళూరుకు, వాణిజ్య కేంద్రమైన చెన్నైకి లేట్‌నైట్ విమానాలు వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రస్తుతం విమాన సర్వీసుల లెక్క చూసుకుంటే ఒక్క హైదరాబాద్‌కు విశాఖ నుంచి ఎనిమిది విమానాలు వెళుతున్నాయి. ఢిల్లీకి నాలుగు, బెంగళూరుకు నాలుగు, చెన్నైకి మూడు, ముంబైకి రెండు విమాన సర్వీసులు ఉన్నాయి. విశాఖపట్నం నుంచి బెంగళూరుకు రాకపోకలు చేసేవారు అధికంగా ఉన్నారు. ఉత్తరాంధ్రాతో పాటు ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన వేలాది మంది యువతీ యువకులు బెంగళూరులో ఉద్యోగాలు చేస్తున్నారు. విశాఖపట్నం నుంచి బెంగళూరుకు డిమాండ్‌కు సరిపడా రైళ్లు కూడా లేవు. ప్రశాంతి, ... మిగతా 6వ పేజీలో

చందనోత్సవంపై గందరగోళం



నిర్వహణ బాధ్యత ఈ ఏడాది కూడా మళ్లీ పోలీసులకే!!

మారని జిల్లా అధికారుల తీరు

దేవదాయ శాఖను పక్కనపెట్టి ఏర్పాట్లు

గత ఏడాది వైఫల్యాల నుంచి గుణపాఠం నేర్వని వైనం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

సింహాచలేశుని చందనోత్సవం మళ్లీ వస్తోంది. మే 10వ తేదీన వైభవోపేతంగా నిర్వహించాలని నిర్ణయించారు. అయితే జిల్లా యంత్రాంగం గత ఏడాది వైఫల్యాలను పూర్తిగా మరిచిపోయింది. వాటి నుంచి ఎటువంటి గుణపాఠం నేర్చుకోలేదు. ఆ తప్పులు పునరావృతం కాకుండా చూస్తామని ఒక్క మాట కూడా చెప్పడం లేదు. ఎప్పటిలాగే ఈసారి కూడా చందనోత్సవం నిర్వహణ బాధ్యత పోలీసులే చూసుకోవాలి అన్నట్టుగా జిల్లా అధికారి తాజాగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

గత ఏడాది చందనోత్సవం వైఫల్యం కావడానికి ముఖ్య కారణం పోలీసులే. ఈ విషయం నాటి జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ విచారణలో బయటపడినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇది దేవదాయ శాఖకు చెందిన ఉత్సవం కాగా దానిని రెవెన్యూ, పోలీసు శాఖలు తమ చేతుల్లోకి తీసుకొని, వారికి నచ్చినట్టుగా చేస్తున్నారు. ఐదు జిల్లాల నుంచి ఉత్సవ నిర్వహణకు వచ్చే దేవదాయ శాఖ సిబ్బందిని విధులకు హాజరుకాకుండా పోలీసులు అడ్డం పడుతున్నారు. కనీసం వారిని డ్యూటీ పాయింట్ల వద్దకు కూడా వెళ్లనీయడం లేదు. పోలీసులు అంతా తమ చేతుల్లోకి తీసుకుని టికెట్లు లేనివారిని, రాజకీయ నాయకులను, వారి బంధుమిత్రులను అడ్డగోలుగా వీవీఐపీ మార్గంలో దర్శనాలకు పంపుతున్నారు. గత ఏడాది కూడా ఇదే జరిగింది.


గత ఏడాది జరిగిన తప్పిదాలు...

- ఎన్నడూ లేని విధంగా ... మిగతా 6వ పేజీలో

చేపల వేటపై నిషేధం

- జూన్ 14 వరకూ విరామం
- సంప్రదాయ పడవలు, తెప్పలకు మినహాయింపు

విశాఖపట్నం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి నుంచి చేపల వేట నిలిచిపోయింది. ఈ నెల 15వ తేదీ నుంచి జూన్ 14 వరకూ నిషేధం అమలులో ఉంటుంది. వేటకు విరామంతో ఆదివారం సాయంత్రానికి నూరు శాతం మరబోట్లు తీరానికి చేరుకున్నాయి.



సముద్రంలో మత్స్య సంపద వృద్ధి, సంతాన ఉత్పత్తికి వీలుగా ప్రభుత్వం వేటపై ఈ నిషేధాన్ని అమలుచేస్తోంది. మోటార్లు లేని సంప్రదాయ తెప్పలు, నాటు పడవలకు మినహాయింపు ఇచ్చింది. అయితే తెప్పలు, పడవలు సముద్ర తీరం నుంచి ఎనిమిది కిలోమీటర్లలోపు మాత్రమే చేపల వేటకు అనుమతి ఉంటుంది. జిల్లాలో 65 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉంది. 32 మత్స్యకార గ్రామాలు, 15 ఫిష్‌ల్యాండింగ్ కేంద్రాలు ఉన్నాయి. సుమారు 51 వేల మత్స్యకార కుటుంబాలు నివసిస్తున్నాయి. సముద్రంలో చేపల వేటపై పది వేల కుటుంబాలకు పైగా జీవిస్తుండగా, హార్బర్‌పై ప్రత్యక్షంగా, పరోక్షంగా మరో 50 వేల మంది ఆధారపడుతున్నారు. వేట విరామ సమయంలో యజమానులు బోట్లకు మరమ్మతులు చేయించుకుంటారు. చేపల వేటపై నిషేధం అమలు చేసే సమయంలో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని మత్స్యశాఖ అధికారులు హెచ్చరించారు.

ఉత్తర నియోజకవర్గం టీడీపీ ఎన్నికల పరిశీలకుడిగా సీతంరాజు సుధాకర్

మహారాణిపేట, ఏప్రిల్ 15: తెలుగుదేశం పార్టీ నాయకుడు సీతంరాజు సుధాకర్ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర నియోజకవర్గం కూటమి అభ్యర్థిగా బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు పోటీ చేస్తున్నారు. ఆయన విజయానికి కృషిచేయాలని అధిష్ఠానం ఆదేశించింది.

దువ్వాడ మీదుగా ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, ఏప్రిల్ 14: వేసవి రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రయాణికుల సౌకర్యార్థం దువ్వాడ మీదుగా మరికొన్ని ప్రత్యేక రైళ్లను నడుతపుతున్నామని సీనియర్ డీసీఎం ఏకే. త్రిపాఠి తెలిపారు.

బెంగళూరు-మల్దా టౌన్-బెంగళూరు

06563 నంబరు గల రైలు ఈనెల 14 నుంచి మే ఐదు వరకు ప్రతి ఆదివారం రాత్రి 11.40 గంటలకు బెంగళూరులో బయలుదేరి మర్నాడు సాయంత్రం 6.13 గంటలకు దువ్వాడ, మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు మల్దా టౌన్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 06564 నంబరు గల రైలు ఈనెల 17 నుంచి మే ఎనిమిది వరకు ప్రతి బుధవారం సాయంత్రం 4 గంటలకు మల్దా టౌన్‌లో బయలుదేరి మర్నాడు మధ్యాహ్నం 3.08 గంటలకు దువ్వాడ, శుక్రవారం ఉదయం 9.30 గంటలకు బెంగళూరు చేరుతుంది.

మైసూరు-ముజాఫర్‌పూర్-మైసూరు

06221 నంబరు గల రైలు ఈనెల 15 నుంచి మే ఆరు వరకు ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటలకు మైసూరులో బయలుదేరి మర్నాడు ఉదయం 7.18 గంటలకు దువ్వాడ, బుధవారం మధ్యాహ్నం 1.30 గంటలకు ముజాఫర్‌పూర్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 06222 నంబరు గల రైలు ఈనెల 18 నుంచి మే తొమ్మిది వరకు ప్రతి గురువారం మధ్యాహ్నం ఒంటి గంటకు ముజాఫర్‌పూర్‌లో బయలుదేరి మర్నాడు రాత్రి 7.18 గంటలకు దువ్వాడ, శనివారం సాయంత్రం 4.40 గంటలకు మైసూరు చేరుతుంది.

అధికార పార్టీ ప్రచారానికి దూరంగా ఉండేలా చూడాలి

» జైభారత్ పార్టీ అధినేత లక్ష్మీనారాయణ

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 14: రాష్ట్రాన్ని పరిపాలించిన పార్టీ ఎన్నికల ప్రచారానికి వెళ్లకుండా, వారు చేసిన అభివృద్ధిని కరపత్రాల ద్వారా ఇంటింటికీ పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు సూచించినట్టు జైభారత్ పార్టీ అధినేత, సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. డాబాగార్డెన్స్‌లో అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ అంబేడ్కర్ దేశవాసులకు ఓటు అనే ఆయుధం ఇచ్చారని దానిని కచ్చితమైన అభ్యర్థులకు వేస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన సంఘటనలో ఎటువంటి ఒత్తిళ్లకు లోనవ్వకుండా విచారణ చేపట్టాలన్నారు. నేతలపై భౌతిక దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

సిద్ధం సభకు వస్తే నగదు కూపన్లు



నగదు పంపిణీ ముందుగా ఇచ్చిన కూపన్లు

వెంకోజీపాలెం, ఏప్రిల్ 14: ఎన్నికల్లో ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు వైసీపీ నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మొన్నటివరకు మహిళలకు చీరలు పంపిణీ చేయగా ఇప్పుడు పురుష ఓటర్లకు నగదు కూపన్లు చేస్తున్నారు. నగరంలోని ఓ వార్డులో ఆదివారం సిద్ధం సభ జరిగింది. ఈ సభకు జనాలను తరలించేందుకు శనివారమే వార్డులో ఇంటింటికీ కూపన్లు పంపిణీ చేశారు. సభకు వచ్చి కూపన్ చూపించిన వారికి వెయ్యి రూపాయల చొప్పున అందజేశారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శ్రీభరత్, గండి బాబ్జీ



నివాళులర్పిస్తున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి

అంబేడ్కర్ మార్గం అనుసరణీయం

» జయంతి సందర్భంగా రాజ్యాంగ నిర్మాతకు వాడవాడలా ఘన నివాళి

» విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసిన నేతలు, అధికారులు

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెచ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మార్గం అనుసరణీయమని నాయకులు, అధికారులు అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం వాడవాడలా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 14: గ్రేటర్ 46వ వార్డు టీడీపీ అధ్యక్షుడు పుక్కళ్ల పైడికొండ ఆధ్వర్యంలో సంజీవయ్య కాలనీలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా పైడికొండ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ అందరి మనసులో చిరస్థాయిగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు సునీల్, శ్యామ్, జోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అంబేడ్కర్ సేవా సంఘం అధ్యక్షుడు మారడపూడి ఆనంద్ కస్తూరినగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వార్డు టీడీపీ మాజీ అధ్యక్షుడు నారాయణ స్వామి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గ్రేటర్ 26వ వార్డు బీజేపీ అధ్యక్షుడు కేవీ కుమార్ ఆధ్వర్యంలో శంఖువాని పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి జరిగింది. పార్టీ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి ఎస్‌వీఎస్ రాజా వర్మ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాగడమూడి నానాజీ, టి.సుబ్బరామిరెడ్డి, కె.శ్రీనివాస్, ఎన్‌వీ అప్పారావు, కె.సత్యం, ప్రభునాథ్, కాంతారావు, దేవి తదితరులు పాల్గొన్నారు. గ్రేటర్ 42వ వార్డులో అంబేడ్కర్ విగ్రహానికి కళావతి ఆస్పత్రి అధినేత, సంఘ సేవకుడు డాక్టర్ జగదీష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అకిరెడ్డి జగదీష్, వార్డు టీడీపీ అధ్యక్షుడు కన్నం వెంకటరమణారావు, ప్రధాన కార్యదర్శి ముక్కి రామకృష్ణ, బీజేపీ వార్డు అధ్యక్షుడు కన్నం గురుగోవింద్, ప్రధాన కార్యదర్శి ఆచారి, టీఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు ముప్పాళ్ల శ్రీకృష్ణ, పిలక శ్రీదేవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఉషాకిరణ్

53, 54 వార్డుల పరిధిలో...

మర్రిపాలెం: అంబేడ్కర్ జయంతిని ఆదివారం 53,54 వార్డుల్లో ఘనంగా నిర్వహించారు. 53వ వార్డు నరేంద్రనగర్‌లో ఉత్తర నియోజకవర్గ జనసేన కన్వీనర్ పసుపులేటి ఉషాకిరణ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. జనసేన నాయకులు నీరుకొండ దివాకర్ తదితరులు పాల్గొన్నారు. 54వ వార్డు మర్రిపాలెం మహరాణివీధిలో జైభీమ్ జైరామ్ సంక్షేమ సంఘం సభ్యులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు.

ఆశయసాధనకు కృషి చేయాలి

జగదాంబ కూడలి: అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పోర్టు ట్రస్ట్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. కాన్వెంట్ జంక్షన్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు పోర్టు ఉద్యోగులు, ఉన్నతాధికారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

పౌర, సామాజిక నేతల ఆధ్వర్యంలో...

డాబాగార్డెన్స్: అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రజా, పౌర, సామాజిక, రాజకీయ నేతలు అన్నారు. డాబాగార్డెన్స్ ఎల్‌ఐసీ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విదసం ఐక్య వేదిక డా.బూసి వెంకటరావు నేతృత్వంలో రాజ్యాంగ పీఠిక పఠించి ప్రతిజ్ఞ చేశారు. సోడదాసు సుధాకర్, ఈతలపాక సుజాత, హరిబాబు, కుమార్, ఓంకార్, కృష్ణారావు, పరమేశ్వరి, శామ్యూల్, చిన్నారావు, బాలకృష్ణ పాల్గొన్నారు.సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, కాసులరెడ్డి, అప్పన్న తదితరులు పాల్గొన్నారు. వైసీపీ మండల అధ్యక్షుడు దొడ్డి బాపుఆనంద్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. విశాఖ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి శ్రీభరత్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విజ్ఞానంతోనే సమాజంలో అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న భావతో రిజర్వేషన్ విధానాన్ని అంబేడ్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. దీనిపై ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత యువతపైనే ఎక్కువగా ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, నాయకులు పాల్గొన్నారు. అంబేడ్కర్ జయంతిని కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగ పరిరక్షణ దినం, మానవ హక్కుల పరిరక్షణ దినంగా పాటించాలని భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ సభ్యులు జె.రవి కోరారు. అంబేడ్కర్ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. రాంప్రభు, విజ్ఞానంద్, సునీత, సత్తిబాబు, శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

55వ వార్డు టీడీపీ కార్యాలయంలో...

కంచరపాలెం: జీవీఎంసీ 55వ వార్డు టీడీపీ కార్యాలయంలో తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి వృద్ధులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఇ.ఈశ్వరరావు, వీరుబాబు, అప్పలనాయుడు, లీలావతి, రాము పాల్గొన్నారు. అశోక్‌నగర్ బౌద్ధాలయంలో బౌద్ధవులు అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు పేదలకు చీరలు, స్వీట్లు పంపిణీ చేశారు. కె.రాజు గణేష్, పరిమళ, భీమారావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో...

మాధవధార: ప్రపంచ దేశాలకు మార్గ నిర్దేశం చేసిన వ్యక్తి అంబేడ్కర్ అని కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ మూల వెంకటరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలసి అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలను బిర్లా జంక్షన్ హైవే బస్టాపు దగ్గరి అంబేడ్కర్ స్మారక విగ్రహం వద్ద నిర్వహించారు.

మహరాణిపేట: జైగౌతమ్ బాబాసేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏవీఎన్ కళాశాల సమీపంలోని రెల్లివీధిలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఎస్.కళ్యాణముని ఆశ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేద పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తిరుమలరావు, మధుసూదనరావు,గ్యారీ, కస్తూరి వెంకటరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న టీడీపీ నేత పైడికొండ,నివాళులర్పిస్తున్న ఈతలపాక సుజాత



పోర్టు ఎస్సీ, ఎస్టీ నేతల నివాళి

ఉక్కును కాపాడుకుంటాం

... 5వ పేజీ తరువాయి

పారిశ్రామిక హబ్‌గా చేయాలని సీఎంగా ఉన్నప్పుడు ప్రణాళికలు వేశానన్నారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి విశాఖ విధ్వంసానికి కంకణం కట్టుకున్నట్టు వ్యవహరించారని ఆరోపించారు. గాజువాకలో పల్లా శ్రీనివాసరావు షాపింగ్ కాంప్లెక్స్‌ను కొట్టేయించారని, ప్రపంచంలో మంచి విద్యా సంస్థగా పేరొందిన గీతం విశ్వవిద్యాలయం ఆస్తులు ధ్వంసం చేయించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తమ హయాంలో దేశంలోనే తొలిసారిగా 200 ఎకరాల్లో మెడ్‌టెక్ జోన్ ఏర్పాటుచేస్తే ఇప్పుడు పది వేల మంది ఉపాధి పొందుతున్నారన్నారు. విశాఖలో ఐఐఎం, పలు వర్సిటీలు ఏర్పాటుచేశామన్నారు. విశాఖను పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తాము యత్నిస్తే..జగన్ గంజాయి కేంద్రంగా మార్చారని ఆరోపించారు. రుషికొండలో ఐటీ కోసం మిలీనియం టవర్ నిర్మిస్తే..ఇప్పుడు దాన్ని మూసేశారని, దీంతో ఐటీ పరిశ్రమలు మరోచోటకు తరలిపోయాయని ఆరోపించారు. తిరిగి విశాఖ నగరం గాడిలో పడాలంటే తెలుగుదేశం పార్టీతో మాత్రమే సాధ్యమవుతుందన్నారు. విశాఖలో మళ్లీ 15 శాతం ఆస్తి పన్ను పెంపు ద్వారా ప్రజలపై తీవ్ర భారం మోపారని, దీనిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాడే వ్యక్తి పవన్‌కల్యాణ్ అని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలడానికి వీలు లేదని తనతో చెప్పి కూటమి ఏర్పాటుకు కారణమయ్యారన్నారు. వైసీపీ విముక్త రాష్ట్రంగా చేయడం అవసరమని చెప్పిన పవన్‌కల్యాణ్ బాధ్యతతో వ్యవహరించిన నాయకుడు అని కొనియాడారు. తమ జెండాలు మూడు అయినా, ఎజెండా మాత్రం ఒక్కటేనని చంద్రబాబు పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా కూటమిగా ఎన్నికలకు వస్తున్నామన్నారు. ప్రజాగళం సభలకు ఎక్కడకు వెళ్లినా ప్రజల్లో ఇదే ఉత్సాహం కనిపిస్తోందని, ఎన్నికలు వన్‌సైడ్ జరగబోతున్నట్టు అర్థమవుతోందన్నారు. నెత్తిన పెట్టిన కుంపటిని వదిలించుకునేందుకు ప్రజలు నిరీక్షిస్తున్నారన్నారు. రాబోయేది ఎన్‌డీఏ ప్రభుత్వమేనని, జగన్ ఇంటికి వెళ్లడం ఖాయమన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తును ఉజ్వలంగా మార్చే బాధ్యత తమదని చంద్రబాబు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో విశాఖ పార్లమెంటు స్థానంతోపాటు ఏడు అసెంబ్లీ స్థానాల్లో కూటమి అభ్యర్థుల గెలుపు ఖాయమన్నారు. తాను నేరాలు చేయనని, నేరాలు చేసే వాడు ఎవ్వడైనా వదిలిపెట్టబోనని చంద్రబాబునాయుడు హెచ్చరించారు. విశాఖలో అడుగు పెట్టకుండా పవన్‌ను, తనను అడ్డుకున్నారని...జగన్ చెప్పాడని పోలీసులు ఉన్మాదుల్లా వ్యవహరించారని, విశాఖ జగన్ తాత జాగీరా?...అని చంద్రబాబు ప్రశ్నించారు. ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడానికి తాను వచ్చానని, అభివృద్ధి చేయడం తెలిసిన పార్టీలు టీడీపీ, జనసేన, బీజేపీ అని స్పష్టం చేశారు. దేశాభివృద్ధిలో మోదీ ఎంతోగానో కృషి చేస్తున్నారని, రాష్ట్రాన్ని అదేవిధంగా తాను అగ్రస్థానంలో నిలబెడతానన్నారు.

గాజువాక అంటే ప్రత్యేక అభిమానం

గాజువాక అంటే తనకు ప్రత్యేకమైన అభిమానమని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక్కడ టీడీపీకి పటిష్ఠమైన నాయకత్వం ఉందన్నారు. బీజేపీ, జనసేన కూడా కలవడంతో వచ్చే ఎన్నికల్లో తిరుగులేదన్నారు. మూడు పార్టీలు సమన్వయంతో పని చేసి మంచి మెజారిటీ సాధించాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే.. కష్టపడిన వారికి గుర్తింపును ఇస్తామన్నారు. నామినేటెడ్ పోస్టులు ఇవ్వడంతోపాటు హోదాను కల్పిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులను కూడా స్థానిక నాయకులు ద్వారా చేయిస్తామన్నారు.

పవన్‌కల్యాణ్‌ను తిట్టడానికే కోడిగుడ్డు మంత్రి పనికి వచ్చాడని, ఆ కోడి గుడ్డును ఆమ్లెట్ వేసి ప్రజలకు పంచాలన్నారు. కోడిగుడ్డు మంత్రి అనకాపల్లిని ఊడ్చేశాడని, చలి పేరు చెప్పి దావోస్ వెళ్లని వ్యక్తి ఈ కోడి గుడ్డు మంత్రి అని గుడివాడ అమర్‌నాథ్‌ను చంద్రబాబునాయుడు ఎద్దేవా చేశారు.

ఫీజు పరేషాన్

... 5వ పేజీ తరువాయి

(మూడు నెలలకు ఒకసారి) కంటే రెండు, మూడు నెలలు ఆలస్యంగా ఫీజులను జమ చేయడంతో...కాలేజీ యాజమాన్యాల నుంచి ఫీజులు చెల్లించాలంటూ విద్యార్థులపై ఒత్తిడి పెరిగింది. ప్రభుత్వం ఫీజు చెల్లించకపోయినా ఇంజనీరింగ్/డిగ్రీ ఫైనలియర్ విద్యార్థులు/తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ ఫీజు కట్టాల్సిన పరిస్థితి వచ్చింది. కాలేజీ యాజమాన్యాలను గట్టిగా అడగలేని పరిస్థితి.

వందలాది మంది విద్యార్థులకు నష్టం

నాలుగు విడతల్లో విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం..గడిచిన రెండేళ్లుగా ఏడాదికి మూడుసార్లు మాత్రమే విడుదల చేసింది. దీంతో అనేక కోర్సులు చేసిన విద్యార్థులకు ప్రభుత్వం రెండు విడతల ఫీజులను బకాయిపడింది. ఈ విద్యా సంవత్సరంలో కూడా ఇప్పటివరకు ప్రభుత్వం ఒకే ఒక్క విడత ఫీజును జమ చేసింది. మిగిలిన మూడు విడతల ఫీజు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉంది. యథా మాదిరిగానే కాలేజీల నుంచి ఒత్తిడి రావడంతో విద్యార్థులు/తల్లిదండ్రులు అప్పోసొప్పో చేసి ఫీజులు చెల్లించి పరీక్షలకు హాజరవుతున్నారు. ప్రతి విడతలోనే సాంకేతిక అంశాలు, ఇతర సమస్యలను చూపించి ఎంతోమందిని అనర్హులుగా చూపిస్తూ విద్యా దీవెనలో కోత విధించింది. ఇలా గడిచిన నాలుగేళ్లలో కనీసం ఒక్కో విడత సొమ్మును కోల్పోయిన విద్యార్థులు వేలల్లో ఉన్నారు.

భారీగా విద్యార్థులు

డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, పాలిటెక్నిక్ వంటి కోర్సుల విద్యార్థులకు విద్యా దీవెన పథకం వర్తిస్తోంది. ఏటా ఆయా కోర్సుల్లో చేరే విద్యార్థులు సంఖ్య సుమారు 45 వేల వరకూ ఉంటోంది. ఇక, విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్‌షిప్‌లు విషయంలోనూ ప్రభుత్వం కత్తెర వేసింది. ఏటా రూ.20 వేల చొప్పున స్కాలర్‌షిప్‌లు చెల్లిస్తామని ప్రకటించింది. దీనికి కూడా ప్రభుత్వం 'జగనన్న వసతి దీవెన' అనే పేరు పెట్టింది. అయితే, 2020-21, 2021-22 విద్యా సంవత్సరంలో మాత్రమే చెప్పినట్టుగా ప్రభుత్వం విద్యార్థులకు వసతి దీవెనను రెండు విడతల్లో చెల్లించింది. గత రెండేళ్లు ఒకవిడత చొప్పున మాత్రమే చెల్లించింది. అంటే, ఒక్కో విద్యార్థికి రూ.10 వేలు చొప్పున రూ.20 వేలు కోత పెట్టింది. ప్రభుత్వం తెచ్చిన ఈ నూతన విధానాలపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

లేట్ నైట్ విమానాలు ఏవీ?

... 5వ పేజీ తరువాయి

యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లకు కనీసం రెండు వారాల ముందు టికెట్ బుక్ చేసుకుంటే తప్ప దొరకదు. పైగా ప్రయాణం సమయం ఎక్కు. అదే విమానమైతే గంటన్నరలో వెళ్లిపోవచ్చు. దాంతో అత్యధికులు విమాన ప్రయాణాన్నే ఇష్టపడుతున్నారు. వీరిలో అనేక మంది విదేశాలకు కూడా వెళుతున్నారు. బెంగళూరు, ముంబై, చెన్నైల నుంచి ఏ దేశానికి వెళ్లాలన్నా రాత్రిపూట కనెక్టింగ్ ఇంటర్నేషనల్ విమాన సర్వీసులు అనేకం ఉన్నాయి. అందుకని ఆ మూడు నగరాలకు లేట్ నైట్ సర్వీసులు వేయాలని విశాఖ విమాన ప్రయాణికుల సంఘం, ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరుతున్నారు. విమానాశ్రయం అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని సూచిస్తున్నారు.

చందనోత్సవంపై గందరగోళం

... 5వ పేజీ తరువాయి

వీవీఐపీ భక్తులకు అంతరాలయ దర్శనం చేయించాలని దేవదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ పట్టుబట్టి ఆ మేరకు జిల్లా అధికారులతో ఏర్పాట్లు చేయించారు. ఇందుకోసం రూ.1,500 టికెట్లు విక్రయించారు. వీటిని కలెక్టర్ సిఫారసు చేసిన వారికే ఇచ్చారు. ముందు ఐదు వేల టికెట్లు మాత్రమే ఇస్తున్నామని ప్రకటించి 12 వేల టికెట్లు విక్రయించారు. ఈ వ్యవహారంలో కలెక్టర్ కార్యాలయం, సింహాచలం ఈఓ కార్యాలయం కీలకపాత్ర పోషించాయి.

» వీవీఐపీలకు రెండు క్యూలైన్లు ఏర్పాటుచేశారు. ఒకటి ప్రొటోకాల్, మరొకటి అంతరాలయ దర్శనం కొన్నవారి కోసం పెట్టారు. ప్రొటోకాల్ క్యూలైన్ త్వరగా కదులుతున్నదని పోలీసులు ఆ లైన్‌లోకి తెలిసిన వారిని, టికెట్లు లేనివారిని వందల సంఖ్యలో వదిలిపెట్టారు. దాంతో తోపులాటలు జరిగాయి. ప్రొటోకాల్ దర్శనానికే ఐదు గంటల సమయం పట్టింది.

» దేవదాయ శాఖ సిబ్బందిని డ్యూటీ పాయింట్లకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దాంతో ప్రవేశ ద్వారాల వద్ద టికెట్లు తీసుకొని, వాటిని పంచింగ్ చేసేవారు లేకుండా పోయారు. అక్కడ కూడా పోలీసులే నచ్చినట్టు వ్యవహరించారు. టికెట్లు లేనివారిని దర్శనాలకు పంపించారు. ఇలా చాలా తప్పిదాలు జరిగాయి.

» కొండపైకి వెళ్లడానికి లెక్కకు మించి వాహనాలకు పోలీసులు పాస్‌లు జారీ చేశారు. దీంతో ట్రాఫిక్ జామ్ అయ్యి, వాహనాలు నిలిచిపోయాయి. భక్తులు బస్సులు దిగి నడుచుకుంటూ వెళ్లారు. నడుచుకుంటూనే కొండ దిగారు. దీనిని పోలీసులు నివారించలేకపోయారు.

» గత ఏడాది చందనోత్సవం నిర్వహణకు ప్రభుత్వం చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్‌గా చంద్రశేఖర్ అజాద్‌ని నియమించింది. ఆయన పాత్రను పరిమితం చేశారు.

అలాగే చెబుతారా ?

గత ఏడాది చందనోత్సవం ఎంత ఘోరంగా విఫలమైందో జిల్లా అధికారికి స్పష్టంగా తెలుసు. ఇప్పుడు కూడా అదే టీమ్ ఉంది. నగర పోలీస్ కమిషనర్ మాత్రమే మారారు. గత ఏడాది పోలీసుల కారణంగానే దర్శనాల్లో గందరగోళం ఏర్పడింది. ట్రాఫిక్ నిలిచిపోయింది. దేవదాయ శాఖ సిబ్బందిని విధులు నిర్వహించనీయలేదు. గత ఏడాది జరిగిన పొరపాట్లపై తాజాగా నాలుగు రోజుల క్రితం జరిగిన సమావేశంలో సమీక్షించపోవడం, అటువంటివి పునరావృతం కాకుండా చూడాలని జిల్లా ఉన్నతాధికారులు చెప్పకపోవడంపై అధికారులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. పోలీసులే దగ్గరుండి అంతా చూసుకోవాలని చెప్పడాన్ని తప్పుబడుతున్నారు.

వైసీపీ దుర్మార్గ పాలనకు చరమగీతం పాడాలి

ఉత్తర బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు



వాకర్స్‌తో మాట్లాడుతున్న విష్ణుకుమార్‌రాజు

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 14: వైసీపీ దుర్మార్గ పాలన నుంచి ప్రజలను కాపాడేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఉత్తర బీజేపీ అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు కోరారు. గ్రేటర్ 44వ వార్డు అబిద్‌నగర్ పార్కులో ఆదివారం వాకర్స్‌ను కలిసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. వైసీపీ ప్రభుత్వ అరాచకాలతో ప్రజలంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అవన్నీ తొలగిపోవాలంటే ప్రధానిగా మోదీ, ముఖ్యమంత్రిగా చంద్రబాబు పదవులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అక్కయ్యపాలెం బీజేపీ మండల అధ్యక్షురాలు మళ్ల లక్ష్మి, 44వ వార్డు అధ్యక్షుడు పి.రఘునాథ్, టీడీపీ, బీజేపీ నాయకులు కొయిలాడ వెంకటేష్, కాళ్ల గౌరీశంకర్‌నాయుడు, గారపాటి సతీష్, మళ్ల చిన్న లక్ష్మి, గురుగోవింద్ సింగ్, గొంప ధర్మారావు, నమ్మి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

45వ వార్డులో ఎన్నికల కార్యాలయం ప్రారంభం

అక్కయ్యపాలెం: వైసీపీ పాలనలో ప్రజలు కష్టాలు పడ్డారని ఉత్తర బీజేపీ అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు అన్నారు. గ్రేటర్ 45వ వార్డు నరసింహనగర్ టీడీపీ అధ్యక్షుడు భరణికాన రాజు ఆధ్వర్యంలో ఎన్నికల కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. నిత్యావసర సరకుల ధరలతో పాటు గ్యాస్ ధర విపరీతంగా పెరిగిపోయిందని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి వైసీపీకి చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాలనాయుడు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పలిశెట్టి అప్పన్న, గొలగాని సౌజన్య, ఆవాల నారాయణస్వామి, బొడ్డేటి మోహన్, నమ్మి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గాన మాధుర్యంతో పాటకు ప్రాణం పోస్తున్న గాయకులు



బహుమతులు అందుకున్న గాయకులతో నిర్వాహకులు

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 14: తమ గాన మాధుర్యంతో గాయకులు పాటకు ప్రాణం పోస్తున్నారని విశ్రాంత వైస్ చాన్సలర్ ఆచార్య వి.వీరయ్య అన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సంగం ఆఫీస్ జంక్షన్‌లోని స్వరాలయ సింగింగ్ స్టూడియోలో వివిధ జిల్లాలకు చెందిన గాయకులతో రాగాల పల్లకి 'కలిసి పాడుదాం రా' పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీరయ్య మాట్లాడుతూ సంగీతం, సాహిత్యం మనిషికి ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని, స్ఫూర్తిని కలిగిస్తుందన్నారు. రచయిత కె.మురళీమోహన్‌రాజు మాట్లాడుతూ వర్ధమాన గాయకులు ఒక చోట చేరి తమ ప్రతిభను ప్రదర్శించడం శుభపరిణామమని చెప్పారు. వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను మెరుగు పరుచుకోవాలని కోరారు. అనంతరం షీల్డ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య ఈవెంట్ అధినేత కూనా అనిల్‌కుమార్, గాయకులు కృష్ణవేణి, రాహుల్‌బాబు, లక్ష్మణ్‌రాజు, గాయకులు పాల్గొన్నారు.

రాముడి కల్యాణానికి ముత్యాల తలంబ్రాలు బహూకరణ



ఆలయ అధికారులకు ముత్యాలను అందిస్తున్న దాతలు

జగదాంబ కూడలి, ఏప్రిల్ 14: కనకమహాలక్ష్మి అమ్మవారి దత్తత దేవాలయం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి రోజున సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ కల్యాణంలో తలంబ్రాలుగా వినియోగించేందుకు ప్రాదేశిక మార్వారీ సమ్మేళన్ రాష్ట్ర కార్యదర్శి పొటేశ్వర్ పురోహిత్ దంపతులు, లక్ష్మీశ్రీ బాల వెంకటరమణబాబు దంపతులు కేజీన్నర ముత్యాలను సమకూర్చారు. వాటిని ఆదివారం దేవాలయ సహాయ కార్యనిర్వహణాధికారి రాంబాబుకు అంద జేశారు. ఈనెల 17న కల్యాణ మహోత్సవాన్ని భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు, దేవదాయ శాఖ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి.

'అమర్ కుటుంబానికి అండగా ఉంటాం'

మహారాణిపేట, ఏప్రిల్ 15: ఆరిలోవ ప్రాంతంలో హత్యకు గురైన అమర్ కుటుంబానికి అండగా ఉండి వారి పిల్లల చదువు బాధ్యతలను తాను స్వీకరిస్తానని ఉపకార చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు తెలిపారు. ఇటీవల ఆరిలోవ ప్రాంతంలో అమర్ హత్యకు గురయ్యారు ఈ మేరకు ఆదివారం కేజీహెచ్ నుంచి ప్రారంభమైన అమర్ అంతిమయాత్రలో అచ్యుతరావు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన ట్రస్టు ద్వారా కుటుంబాన్ని పూర్తిస్థాయి లో ఆదుకుంటానన్నారు. అమర్ పిల్లలు ఎంతవరకు చదువుకుంటే అంతవరకు తానే బాధ్యత స్వీకరిస్తానని ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులకు హామీ ఇచ్చారు.

మెగాస్టార్ చిరంజీవి ఆశీస్సులున్నాయి : సీఎం రమేశ్



ప్రచారంలో పాల్గొన్న అనకాపల్లి ఎంపీ బీజేపీ అభ్యర్థి సీఎం రమేశ్, పక్కన పెందుర్తి అసెంబ్లీ జనసేన అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు

సింహాచలం, ఏప్రిల్ 14: ప్రముఖ సినీ నటుడు చిరంజీవి ఆశీస్సులు తనకు ఉన్నాయని అనకాపల్లి ఎంపీ బీజేపీ అభ్యర్థి సీఎం రమేశ్ అన్నారు. శనివారం ఆయన్ను స్వయంగా కలిసి మాట్లాడినట్టు చెప్పారు. పెందుర్తి అసెంబ్లీ స్థానానికి జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న పంచకర్ల రమేష్‌బాబుతో కలిసి ఆయన ఆదివారం సింహాచలం తొలిపావంచా వద్ద సింహాద్రినాథుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పెందుర్తిలో పంచకర్ల రమేశ్‌బాబుతో పాటు అనకాపల్లి పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లోనూ తప్పకుండా విజయం సాధిస్తారని చిరంజీవి ఆశీర్వదించారన్నారు. పంచకర్ల రమేశ్‌బాబు మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఎన్‌డీఏ కూటమి 400 సీట్లు సాధించడం ఖాయమని, రాష్ట్రంలో కూటమికి 125కు పైగా సీట్లు వస్తాయని తెలిపారు. చంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. అనంతరం ప్రచార రథంపై సింహాచలం నుంచి పెందుర్తి వైపు ర్యాలీ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పివి నరసింహం, బల్ల శ్రీనివాసరావు, రాపర్తి కన్నా, తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో అయ్యప్ప స్వామి

అయ్యప్ప ఆలయంలో ఘనంగా కేరళ నూతన సంవత్సర వేడుకలు

అక్కిరెడ్డిపాలెం, ఏప్రిల్ 14: కేరళ నూతన సంవత్సర (విషు) వేడుకలను ఆదివారం షీలానగర్ అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. షీలానగర్ వద్ద జాతీయ రహదారికి ఆనుకొని వున్న అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు వైద్యనాథన్ ఆధ్వర్యంలో స్వామివారిని పంచామృతాలతో అభిషేకించాక ప్రత్యేకంగా అలంకరించి కేరళ సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు చేశారు. తమ రాష్ట్ర సంప్రదాయ దుస్తులతో కేరళీయులు విచ్చేసి అయ్యప్పస్వామికి పూజలు చేసి భక్తి గీతాలను ఆలపించారు. భక్తులకు వైద్యనాథన్ పూజలు చేసిన నాణేలను, బియ్యాన్ని అందజేశారు.

'నల్లూరు' ఆధ్వర్యంలో చంద్రబాబు సభకు తరలిన తెలుగు తమ్ముళ్లు



ర్యాలీలో నల్లూరు సూర్యనారాయణ, తదితరులు

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 14: గాజువాకలో ఆదివారం జరిగిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రజాగళం సభకు తెలుగు తమ్ముళ్లు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ముందుగా టీడీపీ 86వ వార్డు ఇన్‌చార్జి నల్లూరు సూర్యనారాయణ భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాడిశ కనకరాజు, వేగుంట శ్రీనివాస్, గణపతి, గోవింద్, అప్పారావు, రుక్మిణి, బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అంతర్ స్టీల్‌ప్లాంట్ల క్రికెట్ విజేత బ్లాస్ట్ ఫర్నేస్ జట్టు

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 14: స్టీల్‌ప్లాంట్ అంతర్ క్రికెట్ పోటీల విజేతగా బ్లాస్ట్ ఫర్నేస్ జట్టు నిలిచింది. స్టీల్ ప్లాంట్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ బ్లాస్ట్ ఫర్నేస్, కోకోవేన్ జట్ల మధ్య జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన కోకోవెన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 123 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన బ్లాస్ట్ ఫర్నేస్ జట్టు 18 ఓవర్లలో 124 పరుగులు చేసి విజయం సాధించింది. క్రీడాకారులను బీఎఫ్ విభాగం సీజీఎం మహింతి అభినందించారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు పీవీ నగేశ్, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను శుద్ధి చేశారు

మల్కాపురం, ఏప్రిల్ 14: పారిశ్రామిక ప్రాంతంలోని ఏడు వార్డుల్లో కొళాయిల ద్వారా బురద నీరు వస్తున్నట్టు 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి జీవీఎంసీ వాటర్ వర్క్స్ అధికారులు స్పందించారు. ఈ మేరకు నాత్యయపాలెంలోని వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్‌లో నీటిని శుద్ధి చేశారు. ఈ సందర్భంగా వర్క్స్ ఏఈ మనోహర్ వాటర్ ప్లాంట్‌ను శుద్ధి చేశామని, ఇకపై బురద నీరు రాదన్నారు. నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులున్నా కోరమాండల్‌గేటుకు సమీపంలో ఉన్న తాగునీటి సరఫరా విభాగం కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయవచ్చన్నారు.

సినిమా గైడ్

- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** గోకుల్, శ్రీకన్య, మౌర్య (గోపాలపట్నం) హెవెన్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ), దుర్గ (మధురవాడ)
- **లవ్ గురు :** శారద, సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక),
- **శ్రీరంగనీతులు :** కిన్నెర, శ్రీ నరసింహ (గోపాలపట్నం),
- **ది ఫ్యామిలీ స్టార్ :** మెలోడి, సంగం, కామేశ్వరి, ఊర్వశి (కంచరపాలెం), శ్రీకన్య-1, హెవెన్, సీతారామయ్య (పరవాడ), సప్తగిరి (తగరపువలస), నటరాజ్-2 (పెందుర్తి),
- **టిల్లు స్క్వేర్ :** జగదాంబ, శరత్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి,
- **భరతనాట్యం :** రమాదేవి, లక్ష్మీకాంత్ (గాజువాక), తాతా (తగరపువలస), సుకన్య (గోపాలపట్నం)
- **ప్రేమలు :** వెంకటేశ్వర, లీలామహల్

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 22, టమాటా 18, వంకాయలు (తెలుపు) 22, వంకాయలు (నలుపు) 22, బెండకాయలు 26, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 30, బీరకాయలు 36, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 26, క్యాబేజీ 26, క్యారెట్ 30, దొండకాయలు 20, బంగాళదుంపలు 27, అరటికాయ (పెద్దది) 7, అల్లం (పాతది) 155, మునక్కాడలు (కిలో) 30, బరబాటి 26, ముల్లంగి 16, నిమ్మకాయలు (కిలో) 90, గోరుచిక్కుడు 28, దోసకాయలు 14, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 50, ఆగాకర 110, పొటల్స్ 68, కీరదోస 20, క్యాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 30, చిలగడదుంపలు 30, కంద 60, దేముడుచిక్కుడు 62, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 45, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	419
విజయనగరం	423
శ్రీకాకుళం	423

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	110
ఫారం ధర	--	130
విత్ స్కిన్	--	230
స్కిన్‌లెస్	--	240

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..



స్టీల్‌ప్లాంట్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఉక్కు డైరెక్టర్లు, తదితరులు



వడ్లపూడిలో భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాల వేస్తున్న టీడీపీ నాయకులు



భెల్ హెచ్‌పీవీపీలో బాబాసాహెబ్‌కు విగ్రహానికి పూలమాల వేస్తున్న జీఎం గౌరీశంకర్

బాబాసాహెబ్‌కు ఘన నివాళి

పలుచోట్ల అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు

గాజువాక/ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 14: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఆదివారం పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గాజువాక స్టీల్‌ప్లాంట్‌లో అంబేడ్కర్ విగ్రహానికి ఉక్కు డైరెక్టర్లు ఏకే బాగ్చి, ఎస్‌సీ పాండే, ఎస్ఆర్ఈజీకే గణేశ్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ, ఎస్టీ సంఘం ప్రధాన కార్యదర్శి బయ్యే మల్లయ్య, అధ్యక్షుడు తౌడన్న, జీఎం (హెచ్ఆర్) కె.సంజీవరావు, ప్రతినిధులు ఎస్.సత్యనారాయణ, పుల్లారావు, మోహన్‌బాబు, రత్నం, పలువురు కార్మిక నాయకులు పాల్గొన్నారు. అలాగే టీడీపీ కార్యాలయంలో బాబాసాహెబ్ చిత్రపటానికి 'గాజువాక' కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించగా, సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయంలో కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల ముత్యాలు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.

అగనంపూడి: ఇక్కడి సత్రం జంక్షన్‌లో మహాత్మ గాంధీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు చిత్తా రామారావు పాల్గొని అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి అంజిలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని అనుసరించి అందరూ నడుచుకోవాలన్నారు. అలాగే పినమడక దళిత గ్రామీణ అభివృద్ధి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో, దిబ్బపాలెం, కొండయ్యవలస ప్రాంతాల్లో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు.

కూర్మన్నపాలెం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరివాడని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ అన్నారు. వడ్లపూడిలో బాబాసాహెబ్ విగ్రహానికి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ నాయకులు ఎస్ఎస్ విజయరామరాజు, రాజన్ రాజు, సత్తిబాబు, ఎస్.పెంటారావు, శ్రీనివాసవర్మ, బి.ప్రకాశ్, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. 87వ వార్డు కణితిలో దళిత సంఘాల నాయకుడు గాలి ఆనంద్ ఆధ్వర్యంలో, సిద్ధార్థనగర్, కణితి ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ జయంతిని జరిపారు.



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న 'పల్లా' తదితరులు

అలాగే 86వ వార్డు రాజీవ్‌నగర్‌లో మునిసిపల్ మాజీ చైర్మన్ వీవీఎస్ఎం రాజా, వైసీపీ సీఈసీ సభ్యుడు దామా సుబ్బారావు, రాజీవ్ నగర్ బోర్డు ఎస్సీ, ఎస్టీ సంఘ అధ్యక్షుడు మాటూరి శ్రీనివాసరావు అంబేడ్కర్ విగ్రహానికి పుష్పమాలలు వేసి అంజలి ఘటించారు. 88వ వార్డు కాపుజగ్గరాజుపేట, దువ్వాడల్లో కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాల వేశారు.

అక్కిరెడ్డిపాలెం: ప్రపంచ మేధావిగా గుర్తించబడిన అంబేడ్కర్ ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని భెల్ హెచ్‌పీవీపీ జనరల్ మేనేజర్ సి.గౌరీశంకర్ అన్నారు. భెల్ హెచ్‌పీవీపీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భెల్ టౌన్‌షిప్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధికారులు కేపీ మిశ్రా, జి.చంద్రశేఖర్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొల్లి దేముడు, పలువురు కార్మిక నాయకులు పాల్గొన్నారు. అలాగే హరిజన జగ్గయ్యపాలెం కాలనీలోనూ బాబాసాహెబ్ జయంతిని జరిపారు.

పెందుర్తి: అంబేడ్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాంగణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించరు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ చైర్మన్ బోను జోసెఫ్, ఏయూ విశ్రాంత ఆచార్యులు తోట సుబ్బరాయుడు, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఉత్తరాంధ్ర సమన్వయకర్త ఎం.అప్పారావు, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పతివాడ నాగభూషణం, పలు సంఘాల ప్రతినిధులు చందోలు వెంకటేశ్వరరావు, ఎం.చారేంద్ర, జి.ఈశ్వరరావు, మాజీ ఎంపీటీసీ బి.సత్యం, తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: ఇక్కడి ఎస్సీ కాలనీలో రామ్-రాంజీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కాకర పోలారావు, కె.రమణ, ఎం.వెంకటగిరి, పి.హరికృష్ణ, కె.గోవిందరాజు, వేణుగోపాల్, తదితరులు అంబేడ్కర్, బాబూజగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఏడుగుళ్ల జంక్షన్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ప్రతినిధులతో పాటు వైసీపీ, టీడీపీ నాయకులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అలాగే ఇందిరాకాలనీలోని జై భీమ్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న సమారాధన చేపట్టారు. ఇండియా కూటమి 'పశ్చిమ' అభ్యర్థి అత్తిలి విమల పలుచోట్ల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. షిప్‌యార్డు కాలనీలో బాబాసాహెబ్ విగ్రహానికి సంస్థ జీఎం (ప్రొడక్షన్), ఎస్సీ, ఎస్టీ లైజనింగ్ ఆఫీసర్ ఎన్.అశోక్‌కుమార్, జీఎం (హెచ్ఆర్) కోటేశ్వరరావు, మల్కాపురం శాఖా గ్రంథాలయంలో బాబాసాహెబ్ చిత్రపటానికి జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు.

పెదగంట్యాడ: అందరికీ ఆదర్శనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి వెంకటరమణారెడ్డి అన్నారు. ఇక్కడి టీడీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎం.పెంటయ్య, సోమునాయుడు, శ్రీనివాసరావు, అప్పారావు, అప్పలరాజు, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్.ఎ.డి. జంక్షన్: వైసీపీ పశ్చిమ కార్యాలయంలో నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయం వద్దనున్న అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పి.గణబాబు, ఆయన తనయుడు మౌర్యసింహ, కార్పొరేటర్ బొమ్మిడి రమణ పూలమాలలు వేసి అంజలి ఘటించారు.



ప్రచారంలో భాగంగా మహిళతో మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్



వైసీపీలో చేరిన వారితో ఆనంద్‌కుమార్

ప్రజల కష్టాలు తీర్చే ప్రభుత్వం మాదే..

వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం, ఏప్రిల్ 14: ప్రజల కష్టాలు తీర్చే ప్రభుత్వం తమదేనని వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలన్నా, సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు జరగలన్నా ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డే మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. 59వ వార్డులో ఆదివారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'పశ్చిమ' ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించవలసిందిగా ఆనంద్ కుమార్ కోరారు. కరోనా సమయంలో ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుందో అందరికీ తెలుసు అని అన్నారు. తాను నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టాక ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని, వివిధ కారణాలతో పింఛన్లు అందని వారికి సొంత నిధులతో పెన్షన్లు అందిస్తున్నానన్నారు. తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లె పూర్ణశ్రీ సురేశ్ యాదవ్, వైసీపీ నియోజకవర్గ పరిశీలకురాలు పీలా ఉమారాణి, వార్డు అధ్యక్షుడు ఆర్.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో పలువురు చేరిక

కొత్తనక్కవానిపాలెంలోని కార్యాలయంలో జరిగిన సమావేశంలో టీడీపీకి చెందిన పలువురు ఆడారి ఆనంద్‌కుమార్ సమక్షంలో వైసీపీలో చేరారు. టీడీపీ సీనియర్ నాయకుడు బర్రె సూర్యప్రకాశ్‌తో పాటు 50 మంది వైసీపీలో చేరగా, వారికి పార్టీ కండువాలు వేసి ఆనంద్‌కుమార్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రకాశ్ మాట్లాడుతూ సీఎం జగన్ పాలన బాగుందని, ఆడారి ఆనంద్‌కుమార్ నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థంగా అందిస్తున్న సేవలను చూసి తాము వైసీపీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ 58వ వార్డు అధ్యక్షుడు దాట్ల శ్రీనివాసరాజు (పొడుగు రాజు), వైఎస్సార్‌టీయూసీ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు కె.బద్రీనాథ్, నాయకులు పి.రామ్మోహన్‌రెడ్డి, ఎనస్.సురేశ్, చుక్క వరలక్ష్మి, టి.వెంకటరమణి, అంగ వర్మ, తదితరులు పాల్గొన్నారు.



70వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న పల్లా శ్రీనివాసరావు, తదితరులు

రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్‌కు బుద్ధి చెప్పాలి

టీడీపీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు

గాజువాక, ఏప్రిల్ 14: రాష్ట్రాన్ని అన్ని విధాల నాశనం చేసిన సీఎం జగన్‌కు ఎన్నికల్లో ప్రజలంతా తగిన బుద్ధి చెప్పాలని గాజువాక నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. 70వ వార్డులో ఆదివారం చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను తమవిగా ప్రచారం చేసుకున్న దుర్మార్గుడు జగన్ అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సంక్షేమ పాలనను అందిస్తామన్నారు. వైసీపీ పాలనలో విసుగు చెందిన ప్రజలకు అతి త్వరలోనే విముక్తి లభిస్తుందన్నారు. గాజువాక నియోజకవర్గ ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా పల్లా శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు దీనంకొండ కృష్ణంరాజు, నాయకులు పూసపాటి సంతోష్ కుమార్‌రాజు, వి.శ్రీనివాస్, బి.రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్పొరేటర్‌పై జనసేన నాయకుడు దాడికి పాల్పడ్డారని ఫిర్యాదు

గోపాలపట్నం, ఏప్రిల్ 14: టీడీపీ కార్పొరేటర్‌పై జనసేన నాయకుడు దాడి చేసినట్టు పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. పోలీసులు, స్థానికులు తెలిపిన సమాచారం మేరకు.. 88వ వార్డు సత్తివానిపాలెంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఓ పెళ్లి కార్యక్రమంలో పాల్గొనేందుకు కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు వచ్చారు. ఇదే కార్యక్రమానికి నరవ గ్రామానికి చెందిన జనసేన నాయకుడు గల్లా శ్రీనివాసరావు హాజరయ్యారు. అయితే వీరిరువురు మాట్లాడుకుంటున్న సమయంలో వాగ్వాదం చోటుచేసుకుంది. అదికాస్త తోపులాటకు దారితీసింది. ఈ క్రమంలో కార్పొరేటర్‌పై గల్లా శ్రీనివాసరావు దాడి చేసినట్టు టీడీపీ వార్డు కార్యదర్శి ఉరుకూటి శ్రీనివాసరావు పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా వీరిద్దరి మధ్య ఆర్థిక లావాదేవీల కారణంగా వివాదం జరిగిందని, తాను ఎలాంటి భౌతిక దాడికి పాల్పడలేదని గల్లా శ్రీనివాసరావు తెలిపారు. తమకు అందిన ఫిర్యాదు మేరకు సీఐ ఎల్.రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'కుట్రలో భాగమే జగన్‌పై దాడి'

ఎన్.ఎ.డి. జంక్షన్, ఏప్రిల్ 14: సీఎం జగన్ ఎన్నికల ప్రచారంలో ఉండగా ఆయనపై రాయితో జరిగిన దాడి ప్రతిపక్ష నేత చంద్రబాబు కుట్రలో భాగమేనని వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ ఆరోపించారు. మర్రిపాలెం వుడా లేఅవుట్‌లో ఉన్న వైసీపీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ప్లకార్డులను మంటల్లో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆడారి మాట్లాడుతూ జగన్ కార్యక్రమాలకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక చంద్రబాబు ఇలాంటి దాడులు చేయిస్తున్నారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, ఆల్ఫా కృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

'శ్రీభరత్, 'పల్లా'లను గెలిపిద్దాం'

అక్కిరెడ్డిపాలెం, ఏప్రిల్ 14: టీడీపీ విశాఖ ఎంపీగా శ్రీభరత్, గాజువాక కూటమి అభ్యర్థిగా పల్లా శ్రీనివాసరావుల విజయానికి నాయకులు, కార్యకర్తలు, తన అభిమానులు కృషి చేయాలని 69 వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి కోరారు. తనకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చి రాష్ట్ర ఏపీబీసీ కార్పొరేషన్ చైర్మన్‌గా చేసిన టీడీపీని తన ఊపిరి ఉన్నంతవరకు వీడనన్నారు. కేజీఆర్ యువసేన ఆధ్వర్యంలో ఆదివారం తుంగ్లాంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని కారణాల వల్ల తాను టీడీపీ కార్యక్రమాలకు కొంతకాలంగా దూరంగా ఉన్నానన్నారు. టీడీపీ వార్డుగా పేరొందిన 69వ వార్డులోని తన అభిమానులు, కార్యకర్తలు చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేయాలన్నారు. నాయకులు నావన సింహచలం, మజ్జి రాజు, ఆదినారాయణ, పి.వెంకటరమణ, గోపి, తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న డాక్టర్ శ్రీనివాసరావు, తదితరులు

దేశానికి గుర్తింపు తెచ్చిన ఘనత అంబేడ్కర్‌దే

డీఆర్‌డీవో డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు

గోపాలపట్నం, ఏప్రిల్ 14: రాజ్యాంగాన్ని రూపొందించి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్‌కు గుర్తింపు తెచ్చిన ఘనత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కే దక్కుతుందని డీఆర్‌డీవో డైరెక్టర్ (నేవల్ సిస్టమ్స్ అండ్ మెటీరియల్స్) డాక్టర్ వై.శ్రీనివాసరావు అన్నారు. అంబేడ్కర్ జయంతిని ఎన్ఎస్‌టీఎల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన తొలుత బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన పంజాబ్ రాష్ట్ర అడిషనల్ చీఫ్ సెక్రెటరీ జి.రమేశ్‌కుమార్ మాట్లాడుతూ దేశాభివృద్ధి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి దిశానిర్దేశం చేసేలా రాజ్యాంగాన్ని నిర్మించిన విద్యాధికుడు బాబాసాహెబ్ అని కొనియాడారు. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ చీఫ్ విజిలెన్స్ అధికారి డాక్టర్ సిర్రా కరుణరాజు మాట్లాడుతూ ప్రతి పౌరుడికి ఓటు హక్కును కల్పించి రాజకీయ అసమానతను రూపుమాపేందుకు అంబేడ్కర్ ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌టీఎల్ మహిళా కల్యాణ్ మంచ్ అధ్యక్షురాలు కృష్ణదాస్, ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వరుగీస్, శాస్త్రవేత్తలు రవి ఆనంద్‌కుమార్, యు.అర్బన్‌కుమార్, పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే లక్ష్మీనగర్ నాలుగు కొళాయిల కూడలి వద్ద అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పి.గణబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 91, 92 వార్డుల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు జీవీఎంసీ కో-ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు, కొత్తపాలెంలో బాబాసాహెబ్ విగ్రహానికి వైసీపీ 89వ వార్డు వైసీపీ అధ్యక్షుడు అయితంశెట్టి రేణుక గోపి పూలమాలలు అంజలి ఘటించారు.

వెనకబడిన వర్గాలకు టీడీపీలోనే గుర్తింపు

విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్



సంఘ పెద్దను సత్కరించిన శ్రీభరత్, గణబాబు, తదితరులు

వేపగుంట, ఏప్రిల్ 14: సామాజికంగా వెనకబడిన వర్గాలకు తెలుగుదేశం పార్టీ హయాంలోనే గుర్తింపు లభించిందని విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ అన్నారు. ఇక్కడి లక్ష్మీకల్యాణ మండపంలో ఆదివారం పశ్చిమ నియోజకవర్గంలోని గోపాలపట్నం పరిసర ప్రాంతాలకు చెందిన కాపు, తెలగ, బలిజ సంఘాల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా, విద్యాపరంగా అన్ని వర్గాల అభ్యున్నతికి తనవంతు సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే, అభ్యర్థి గణబాబు మాట్లాడుతూ బీసీలకు ఎప్పుడూ టీడీపీ అండగా ఉంటుందన్నారు. కాపు, తెలగ, బలిజ సంఘాల నాయకులు కూటమి అభ్యర్థులను బలపరచడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఆయా సంఘాల్లో వివిధ రంగాలలో కృషి చేసిన పలువురిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు నందవరపు సోములు, బిగాంధీ రామ్, డేటాప్రో రాజశేఖర్, కె.ఆనంద్, ఎన్.సత్తిరాజు, ఎ.రమేశ్, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అగ్నిమాపక సేవా దినోత్సవం



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఉక్కు డైరెక్టర్ బాగి, తదితరులు

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 14: పరిశ్రమల్లో భద్రత చాలా ముఖ్యమని స్టీల్ ప్లాంట్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) ఏకే బాగి అన్నారు. ప్లాంట్ సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఫైర్ సర్వీస్ డే వేడుకలను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. భద్రతా అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తామని, ప్రతిఒక్కరూ ప్రమాద నివారణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సీఐఎస్ఎఫ్ కమాండెంట్ అత్తర్ మహ్మద్ హనీఫ్ మాట్లాడుతూ అందరూ భద్రతా నియమావళిని పాటించాలన్నారు. అనంతరం 1944 ఏప్రిల్ 14న బాంబే డాక్ పేలుడులో, ఆ తర్వాత విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పించారు. అనంతరం ఫైర్ సర్వీస్ డే బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఫైనాన్స్) గణేశ్, సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గంగవరం పోర్టు కార్మికుల ఆందోళన



నినాదాలు చేస్తున్న కార్మికులు

గాజువాక, ఏప్రిల్ 14: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ గంగవరం పోర్టు నిర్వాసితులు, కార్మికులు చేస్తున్న ఆందోళన ఐదో రోజైన ఆదివారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా పోర్టు ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నొల్లి తాతారావు మాట్లాడుతూ పోర్టులో ఇస్తున్న జీతాలతో బతకలేక ఆందోళనకు దిగితే యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తుండడం దారుణమన్నారు. విశాఖ పోర్టులో కార్మికులకు ఇస్తున్న జీతాలతో సమానంగా తమకూ ఇవ్వాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు పోరాటాలను కొనసాగిస్తామన్నారు. నాయకులు కోవిరి అప్పలరాజు, అమ్మోరు, అప్పారావు, స్వామి, సత్యానందం, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి వేడుకల కరపత్రాలు ఆవిష్కరణ

అగనంపూడి, ఏప్రిల్ 14: స్టీల్‌ప్లాంట్ జనరల్ ఆస్పత్రి రహదారిలోని దానబోయినపాలెం సీతారామస్వామి ఆలయంలో ఈ నెల 17న శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ వేడుకలకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం ఆలయం వద్ద కమిటీ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్యాణం అనంతరం ఉత్సవ విగ్రహాలను ఊరిగిస్తామన్నారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు రామారావు, జి.వెంకటరావు, స్థానిక నాయకులు కర్రి దేశేంద్ర, బి.సత్యరాయణ, జి.అప్పారావు, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణానికి ఉడుపు రాట

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 14: జీవీఎంసీ 70వ వార్డు పరిధి డ్రైవర్స్ కాలనీలోని రామాలయం వద్ద ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉడుపు రాట వేశారు. కమిటీ ప్రతినిధులు కృష్ణంరాజు, మూర్తి, శివ, గణేశ్, తదితరులు పాల్గొన్నారు. 86వ వార్డు కూర్మన్నపాలెంలోని రామాలయం వద్ద ఈ నెల 17న శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించడంతో పాటు అన్న సమారాధన చేపట్టనున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. అలాగే 87వ వార్డు వడ్లపూడి రామాలయం వద్ద ఆదివారం సీతారాముల కల్యాణోత్సవంలో భాగంగా ఉడుపు రాట వేశారు.

ఉత్తర నియోజకవర్గం టీడీపీ ఎన్నికల పరిశీలకుడిగా సీతంరాజు సుధాకర్

మహారాణిపేట, ఏప్రిల్ 15: తెలుగుదేశం పార్టీ నాయకుడు సీతంరాజు సుధాకర్ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర నియోజకవర్గం కూటమి అభ్యర్థిగా బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు పోటీ చేస్తున్నారు. ఆయన విజయానికి కృషిచేయాలని అధిష్ఠానం ఆదేశించింది.

దువ్వాడ మీదుగా ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, ఏప్రిల్ 14: వేసవి రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రయాణికుల సౌకర్యార్థం దువ్వాడ మీదుగా మరికొన్ని ప్రత్యేక రైళ్లను నడుతపుతున్నామని సీనియర్ డీసీఎం ఏకే. త్రిపాఠి తెలిపారు.

బెంగళూరు-మల్దా టౌన్-బెంగళూరు

06563 నంబరు గల రైలు ఈనెల 14 నుంచి మే ఐదు వరకు ప్రతి ఆదివారం రాత్రి 11.40 గంటలకు బెంగళూరులో బయలుదేరి మర్నాడు సాయంత్రం 6.13 గంటలకు దువ్వాడ, మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు మల్దా టౌన్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 06564 నంబరు గల రైలు ఈనెల 17 నుంచి మే ఎనిమిది వరకు ప్రతి బుధవారం సాయంత్రం 4 గంటలకు మల్దా టౌన్‌లో బయలుదేరి మర్నాడు మధ్యాహ్నం 3.08 గంటలకు దువ్వాడ, శుక్రవారం ఉదయం 9.30 గంటలకు బెంగళూరు చేరుతుంది.

మైసూరు-ముజాఫర్‌పూర్-మైసూరు

06221 నంబరు గల రైలు ఈనెల 15 నుంచి మే ఆరు వరకు ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటలకు మైసూరులో బయలుదేరి మర్నాడు ఉదయం 7.18 గంటలకు దువ్వాడ, బుధవారం మధ్యాహ్నం 1.30 గంటలకు ముజాఫర్‌పూర్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 06222 నంబరు గల రైలు ఈనెల 18 నుంచి మే తొమ్మిది వరకు ప్రతి గురువారం మధ్యాహ్నం ఒంటి గంటకు ముజాఫర్‌పూర్‌లో బయలుదేరి మర్నాడు రాత్రి 7.18 గంటలకు దువ్వాడ, శనివారం సాయంత్రం 4.40 గంటలకు మైసూరు చేరుతుంది.

అధికార పార్టీ ప్రచారానికి దూరంగా ఉండేలా చూడాలి

- జైభారత్ పార్టీ అధినేత లక్ష్మీనారాయణ

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 14: రాష్ట్రాన్ని పరిపాలించిన పార్టీ ఎన్నికల ప్రచారానికి వెళ్లకుండా, వారు చేసిన అభివృద్ధిని కరపత్రాల ద్వారా ఇంటింటికీ పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు సూచించినట్టు జైభారత్ పార్టీ అధినేత, సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. డాబాగార్డెన్స్‌లో అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ అంబేడ్కర్ దేశవాసులకు ఓటు అనే ఆయుధం ఇచ్చారని దానిని కచ్చితమైన అభ్యర్థులకు వేస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన సంఘటనలో ఎటువంటి ఒత్తిళ్లకు లోనవ్వకుండా విచారణ చేపట్టాలన్నారు. నేతలపై భౌతిక దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

సిద్ధం సభకు వస్తే నగదు కూపన్లు



నగదు పంపిణీ ముందుగా ఇచ్చిన కూపన్లు

వెంకోజీపాలెం, ఏప్రిల్ 14: ఎన్నికల్లో ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు వైసీపీ నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మొన్నటివరకు మహిళలకు చీరలు పంపిణీ చేయగా ఇప్పుడు పురుష ఓటర్లకు నగదు కూపన్లు చేస్తున్నారు. నగరంలోని ఓ వార్డులో ఆదివారం సిద్ధం సభ జరిగింది. ఈ సభకు జనాలను తరలించేందుకు శనివారమే వార్డులో ఇంటింటికీ కూపన్లు పంపిణీ చేశారు. సభకు వచ్చి కూపన్ చూపించిన వారికి వెయ్యి రూపాయల చొప్పున అందజేశారు.


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శ్రీభరత్, గండి బాబ్జీ


నివాళులర్పిస్తున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి

అంబేడ్కర్ మార్గం అనుసరణీయం

- జయంతి సందర్భంగా రాజ్యాంగ నిర్మాతకు వాడవాడలా ఘన నివాళి
- విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసిన నేతలు, అధికారులు

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెచ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మార్గం అనుసరణీయమని నాయకులు, అధికారులు అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం వాడవాడలా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 14: గ్రేటర్ 46వ వార్డు టీడీపీ అధ్యక్షుడు పుక్కళ్ళ పైడికొండ ఆధ్వర్యంలో సంజీవయ్య కాలనీలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా పైడికొండ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ అందరి మనసులో చిరస్థాయిగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు సునీల్, శ్యామ్, జోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అంబేడ్కర్ సేవా సంఘం అధ్యక్షుడు మారడపూడి ఆనంద్ కస్తూరినగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వార్డు టీడీపీ మాజీ అధ్యక్షుడు నారాయణ స్వామి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గ్రేటర్ 26వ వార్డు బీజేపీ అధ్యక్షుడు కేవీ కుమార్ ఆధ్వర్యంలో శంఖువాని పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి జరిగింది. పార్టీ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి ఎన్‌వీఎస్ రాజా వర్మ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాగడమూడి నానాజీ, టి.సుబ్బరామిరెడ్డి, కె.శ్రీనివాస్, ఎన్‌వీ అప్పారావు, కె.సత్యం, ప్రభునాథ్, కాంతారావు, దేవి తదితరులు పాల్గొన్నారు. గ్రేటర్ 42వ వార్డులో అంబేడ్కర్ విగ్రహానికి కళావతి ఆస్పత్రి అధినేత, సంఘ సేవకుడు డాక్టర్ జగదీష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకిరెడ్డి జగదీష్, వార్డు టీడీపీ అధ్యక్షుడు కన్నం వెంకటరమణారావు, ప్రధాన కార్యదర్శి ముక్కి రామకృష్ణ, బీజేపీ వార్డు అధ్యక్షుడు కన్నం గురుగోవింద్, ప్రధాన కార్యదర్శి ఆచారి, టీఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు ముప్పాళ్ళ శ్రీకృష్ణ, పిలక


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఉషాకిరణ్

శ్రీదేవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

53, 54 వార్డుల పరిధిలో...

మర్రిపాలెం: అంబేడ్కర్ జయంతిని ఆదివారం 53,54 వార్డుల్లో ఘనంగా నిర్వహించారు. 53వ వారు నరేంద్రనగర్‌లో ఉత్తర నియోజకవర్గ జనసేన కన్వీనర్ పసుపులేటి ఉషాకిరణ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. జనసేన నాయకులు నీరుకొండ దివాకర్ తదితరులు పాల్గొన్నారు. 54వ వార్డు మర్రిపాలెం మహారాణివీధిలో జైభీమ్ జైరామ్ సంక్షేమ సంఘం సభ్యులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు.

ఆశయసాధనకు కృషి చేయాలి

జగదాంబ కూడలి: అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పోర్టు ట్రస్ట్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. కాన్వెంట్ జంక్షన్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు పోర్టు ఉద్యోగులు, ఉన్నతాధికారు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

పౌర, సామాజిక నేతల ఆధ్వర్యంలో...

డాబాగార్డెన్స్: అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రజా, పౌర, సామాజిక, రాజకీయ నేతలు అన్నారు. డాబాగార్డెన్స్ ఎల్ఐసీ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విదసం ఐక్య వేదిక డా.బూసి వెంకటరావు నేతృత్వంలో రాజ్యాంగ పీఠిక పఠించి ప్రతిజ్ఞ చేశారు. సోడదాసు సుధాకర్, ఈతలపాక సుజాత, హరిబాబు, కుమార్, ఓంకార్, కృష్ణారావు, పరమేశ్వరి, శామ్యూల్, చిన్నారావు, బాలకృష్ణ పాల్గొన్నారు.సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, కాసులరెడ్డి, అప్పన్న తదితరులు పాల్గొన్నారు. వైసీపీ మండల అధ్యక్షుడు దొడ్డి బాపుఆనంద్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. విశాఖ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి శ్రీభరత్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విజ్ఞానంతోనే సమాజంలో అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న భావతో రిజర్వేషన్ విధానాన్ని అంబేడ్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. దీనిపై ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత యువతపైనే ఎక్కువగా ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, నాయకులు పాల్గొన్నారు. అంబేడ్కర్ జయంతిని కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగ పరిరక్షణ దినం, మానవ హక్కుల పరిరక్షణ దినంగా పాటించాలని భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ సభ్యులు జె.రవి కోరారు. అంబేడ్కర్ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. రాంప్రభు, విజ్ఞానంద్, సునీత, సత్తిబాబు, శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

55వ వార్డు టీడీపీ కార్యాలయంలో...

కంచరపాలెం: జీవీఎంసీ 55వ వార్డు టీడీపీ కార్యాలయంలో తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి వృద్ధులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఇ.ఈశ్వరరావు, వీరుబాబు, అప్పలనాయుడు, లీలావతి, రాము పాల్గొన్నారు. అశోక్‌నగర్ బౌద్ధాలయంలో బౌద్ధులు అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు పేదలకు చీరలు, స్వీట్లు పంపిణీ చేశారు. కె.రాజు గణేష్, పరిమళ, భీమారావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో...

మాధవధార: ప్రపంచ దేశాలకు మార్గ నిర్దేశం చేసిన వ్యక్తి అంబేడ్కర్ అని కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ మూల వెంకటరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలసి అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలను బిర్లా జంక్షన్ హైవే బస్టాపు దగ్గరి అంబేడ్కర్ స్మారక విగ్రహం వద్ద నిర్వహించారు.

మహారాణిపేట: జైగౌతమ్ బాబాసేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏవీఎన్ కళాశాల సమీపంలోని రెల్లివీధిలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఎస్.కళ్యాణముని ఆశ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేద పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తిరుమలరావు, మధుసూదనరావు,గ్యారీ, కస్తూరి వెంకటరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న టీడీపీ నేత పైడికొండ,నివాళులర్పిస్తున్న ఈతలపాక సుజాత


పోర్టు ఎస్సీ, ఎస్టీ నేతల నివాళి

ఉక్కును కాపాడుకుంటాం

... 5వ పేజీ తరువాయి

పారిశ్రామిక హబ్‌గా చేయాలని సీఎంగా ఉన్నప్పుడు ప్రణాళికలు వేశానన్నారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి విశాఖ విధ్వంసానికి కంకణం కట్టుకున్నట్టు వ్యవహరించారని ఆరోపించారు. గాజువాకలో పల్లా శ్రీనివాసరావు షాపింగ్ కాంప్లెక్స్‌ను కొట్టేయించారని, ప్రపంచంలో మంచి విద్యా సంస్థగా పేరొందిన గీతం విశ్వవిద్యాలయం ఆస్తులు ధ్వంసం చేయించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తమ హయాంలో దేశంలోనే తొలిసారిగా 200 ఎకరాల్లో మెడ్‌టెక్ జోన్ ఏర్పాటుచేస్తే ఇప్పుడు పది వేల మంది ఉపాధి పొందుతున్నారన్నారు. విశాఖలో ఐఐఎం, పలు వర్సిటీలు ఏర్పాటుచేశామన్నారు. విశాఖను పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తాము యత్నిస్తే...జగన్ గంజాయి కేంద్రంగా మార్చారని ఆరోపించారు. రుషికొండలో ఐటీ కోసం మిలీనియం టవర్ నిర్మిస్తే..ఇప్పుడు దాన్ని మూసేశారని, దీంతో ఐటీ పరిశ్రమలు మరోచోటకు తరలిపోయాయని ఆరోపించారు. తిరిగి విశాఖ నగరం గాడిలో పడాలంటే తెలుగుదేశం పార్టీతో మాత్రమే సాధ్యమవుతుందన్నారు. విశాఖలో మళ్లీ 15 శాతం ఆస్తి పన్ను పెంపు ద్వారా ప్రజలపై తీవ్ర భారం మోపారని, దీనిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాడే వ్యక్తి పవన్‌కల్యాణ్ అని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలడానికి వీలు లేదని తనతో చెప్పి కూటమి ఏర్పాటుకు కారణమయ్యారన్నారు. వైసీపీ విముక్త రాష్ట్రంగా చేయడం అవసరమని చెప్పిన పవన్‌కల్యాణ్ బాధ్యతతో వ్యవహరించిన నాయకుడు అని కొనియాడారు. తమ జెండాలు మూడు అయినా, ఎజెండా మాత్రం ఒక్కటేనని చంద్రబాబు పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా కూటమిగా ఎన్నికలకు వస్తున్నామన్నారు. ప్రజాగళం సభలకు ఎక్కడకు వెళ్లినా ప్రజల్లో ఇదే ఉత్సాహం కనిపిస్తోందని, ఎన్నికలు వన్‌సైడ్ జరగబోతున్నట్టు అర్థమవుతోందన్నారు. నెత్తిన పెట్టిన కుంపటిని వదిలించుకునేందుకు ప్రజలు నిరీక్షిస్తున్నారన్నారు. రాబోయేది ఎన్‌డీఏ ప్రభుత్వమేనని, జగన్ ఇంటికి వెళ్లడం ఖాయమన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తును ఉజ్వలంగా మార్చే బాధ్యత తమదని చంద్రబాబు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో విశాఖ పార్లమెంటు స్థానంతోపాటు ఏడు అసెంబ్లీ స్థానాల్లో కూటమి అభ్యర్థుల గెలుపు ఖాయమన్నారు. తాను నేరాలు చేయనని, నేరాలు చేసే వాడు ఎవ్వడైనా వదిలిపెట్టబోనని చంద్రబాబునాయుడు హెచ్చరించారు. విశాఖలో అడుగు పెట్టకుండా పవన్‌ను, తనను అడ్డుకున్నారని...జగన్ చెప్పాడని పోలీసులు ఉన్మాదుల్లా వ్యవహరించారని, విశాఖ జగన్ తాత జాగీరా?...అని చంద్రబాబు ప్రశ్నించారు. ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడానికి తాను వచ్చానని, అభివృద్ధి చేయడం తెలిసిన పార్టీలు టీడీపీ, జనసేన, బీజేపీ అని స్పష్టం చేశారు. దేశాభివృద్ధిలో మోదీ ఎంతోగానో కృషి చేస్తున్నారని, రాష్ట్రాన్ని అదేవిధంగా తాను అగ్రస్థానంలో నిలబెడతానన్నారు.

గాజువాక అంటే ప్రత్యేక అభిమానం

గాజువాక అంటే తనకు ప్రత్యేకమైన అభిమానమని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక్కడ టీడీపీకి పటిష్టమైన నాయకత్వం ఉందన్నారు. బీజేపీ, జనసేన కూడా కలవడంతో వచ్చే ఎన్నికల్లో తిరుగులేదన్నారు. మూడు పార్టీలు సమన్వయంతో పని చేసి మంచి మెజారిటీ సాధించాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే.. కష్టపడిన వారికి గుర్తింపును ఇస్తామన్నారు. నామినేటెడ్ పోస్టులు ఇవ్వడంతోపాటు హోదాను కల్పిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులను కూడా స్థానిక నాయకులు ద్వారా చేయిస్తామన్నారు.

పవన్‌కల్యాణ్‌ను తిట్టడానికే కోడిగుడ్డు మంత్రి పనికి వచ్చాడని, ఆ కోడి గుడ్డును ఆమ్లేట్ వేసి ప్రజలకు పంచాలన్నారు. కోడిగుడ్డు మంత్రి అనకాపల్లిని ఊడ్చేశాడని, చలి పేరు చెప్పి దావోస్ వెళ్లని వ్యక్తి ఈ కోడి గుడ్డు మంత్రి అని గుడివాడ అమర్‌నాథ్‌ను చంద్రబాబునాయుడు ఎద్దేవా చేశారు.

ఫీజు పరేషాన్

... 5వ పేజీ తరువాయి

(మూడు నెలలకు ఒకసారి) కంటే రెండు, మూడు నెలలు ఆలస్యంగా ఫీజులను జమ చేయడంతో...కాలేజీ యాజమాన్యాల నుంచి ఫీజులు చెల్లించాలంటూ విద్యార్థులపై ఒత్తిడి పెరిగింది. ప్రభుత్వం ఫీజు చెల్లించకపోయినా ఇంజనీరింగ్/డిగ్రీ ఫైనలియర్ విద్యార్థులు/తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ ఫీజు కట్టాల్సిన పరిస్థితి వచ్చింది. కాలేజీ యాజమాన్యాలను గట్టిగా అడగలేని పరిస్థితి.

వందలాది మంది విద్యార్థులకు నష్టం

నాలుగు విడతల్లో విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం..గడిచిన రెండేళ్లుగా ఏడాదికి మూడుసార్లు మాత్రమే విడుదల చేసింది. దీంతో అనేక కోర్సులు చేసిన విద్యార్థులకు ప్రభుత్వం రెండు విడతల ఫీజులను బకాయిపడింది. ఈ విద్యా సంవత్సరంలో కూడా ఇప్పటివరకు ప్రభుత్వం ఒకే ఒక్క విడత ఫీజును జమ చేసింది. మిగిలిన మూడు విడతల ఫీజు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉంది. యథా మాదిరిగానే కాలేజీల నుంచి ఒత్తిడి రావడంతో విద్యార్థులు/తల్లిదండ్రులు అప్పోసొప్పో చేసి ఫీజులు చెల్లించి పరీక్షలకు హాజరవుతున్నారు. ప్రతి విడతలోనే సాంకేతిక అంశాలు, ఇతర సమస్యలను చూపించి ఎంతోమందిని అనర్హులుగా చూపిస్తూ విద్యా దీవెనలో కోత విధించింది. ఇలా గడిచిన నాలుగేళ్లలో కనీసం ఒక్కో విడత సొమ్మును కోల్పోయిన విద్యార్థులు వేలల్లో ఉన్నారు.

భారీగా విద్యార్థులు

డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, పాలిటెక్నిక్ వంటి కోర్సుల విద్యార్థులకు విద్యా దీవెన పథకం వర్తిస్తోంది. ఏటా ఆయా కోర్సుల్లో చేరే విద్యార్థులు సంఖ్య సుమారు 45 వేల వరకూ ఉంటోంది. ఇక, విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్‌షిప్‌లు విషయంలోనూ ప్రభుత్వం కత్తెర వేసింది. ఏటా రూ.20 వేల చొప్పున స్కాలర్‌షిప్‌లు చెల్లిస్తామని ప్రకటించింది. దీనికి కూడా ప్రభుత్వం 'జగనన్న వసతి దీవెన' అనే పేరు పెట్టింది. అయితే, 2020-21, 2021-22 విద్యా సంవత్సరంలో మాత్రమే చెప్పినట్టుగా ప్రభుత్వం విద్యార్థులకు వసతి దీవెనను రెండు విడతల్లో చెల్లించింది. గత రెండేళ్ల ఒకవిడత చొప్పున మాత్రమే చెల్లించింది. అంటే, ఒక్కో విద్యార్థికి రూ.10 వేలు చొప్పున రూ.20 వేలు కోత పెట్టింది. ప్రభుత్వం తెచ్చిన ఈ నూతన విధానాలపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

లేట్ నైట్ విమానాలు ఏవీ?

... 5వ పేజీ తరువాయి

యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లకు కనీసం రెండు వారాల ముందు టికెట్ బుక్ చేసుకుంటే తప్ప దొరకదు. పైగా ప్రయాణం సమయం ఎక్కు. అదే విమానమైతే గంటన్నరలో వెళ్లిపోవచ్చు. దాంతో అత్యధికులు విమాన ప్రయాణాన్నే ఇష్టపడుతున్నారు. వీరిలో అనేక మంది విదేశాలకు కూడా వెళుతున్నారు. బెంగళూరు, ముంబై, చెన్నైల నుంచి ఏ దేశానికి వెళ్లాలన్నా రాత్రిపూట కనెక్టింగ్ ఇంటర్నేషనల్ విమాన సర్వీసులు అనేకం ఉన్నాయి. అందుకని ఆ మూడు నగరాలకు లేట్ నైట్ సర్వీసులు వేయాలని విశాఖ విమాన ప్రయాణికుల సంఘం, ఏపీ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరుతున్నారు. విమానాశ్రయం అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని సూచిస్తున్నారు.

చందనోత్సవంపై గందరగోళం

... 5వ పేజీ తరువాయి

వీవీఐపీ భక్తులకు అంతరాలయ దర్శనం చేయించాలని దేవదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ పట్టుబట్టి ఆ మేరకు జిల్లా అధికారులతో ఏర్పాట్లు చేయించారు. ఇందుకోసం రూ.1,500 టికెట్లు విక్రయించారు. వీటిని కలెక్టర్ సిఫారసు చేసిన వారికే ఇచ్చారు. ముందు ఐదు వేల టికెట్లు మాత్రమే ఇస్తున్నామని ప్రకటించి 12 వేల టికెట్లు విక్రయించారు. ఈ వ్యవహారంలో కలెక్టర్ కార్యాలయం, సింహాచలం ఈఓ కార్యాలయం కీలకపాత్ర పోషించాయి.

- వీవీఐపీలకు రెండు క్యూలైన్లు ఏర్పాటుచేశారు. ఒకటి ప్రొటోకాల్, మరొకటి అంతరాలయ దర్శనం కొన్నవారి కోసం పెట్టారు. ప్రొటోకాల్ క్యూలైన్ త్వరగా కదులుతున్నదని పోలీసులు ఆ లైన్‌లోకి తెలిసిన వారిని, టికెట్లు లేనివారిని వందల సంఖ్యలో వదిలిపెట్టారు. దాంతో తోపులాటలు జరిగాయి. ప్రొటోకాల్ దర్శనానికే ఐదు గంటల సమయం పట్టింది.
- దేవదాయ శాఖ సిబ్బందిని డ్యూటీ పాయింట్లకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దాంతో ప్రవేశ ద్వారాల వద్ద టికెట్లు తీసుకొని, వాటిని పంచింగ్ చేసేవారు లేకుండా పోయారు. అక్కడ కూడా పోలీసులే నచ్చినట్టు వ్యవహరించారు. టికెట్లు లేనివారిని దర్శనాలకు పంపించారు. ఇలా చాలా తప్పిదాలు జరిగాయి.
- కొండపైకి వెళ్లడానికి లెక్కకు మించి వాహనాలకు పోలీసులు పాస్‌లు జారీ చేశారు. దీంతో ట్రాఫిక్ జామ్ అయ్యి, వాహనాలు నిలిచిపోయాయి. భక్తులు బస్సులు దిగి నడుచుకుంటూ వెళ్లారు. నడుచుకుంటూనే కొండ దిగారు. దీనిని పోలీసులు నివారించలేకపోయారు.
- గత ఏడాది చందనోత్సవం నిర్వహణకు ప్రభుత్వం చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్‌గా చంద్రశేఖర్ అజాద్‌ని నియమించింది. ఆయన పాత్రను పరిమితం చేశారు.

అలాగే చెబుతారా ?

గత ఏడాది చందనోత్సవం ఎంత ఘోరంగా విఫలమైందో జిల్లా అధికారికి స్పష్టంగా తెలుసు. ఇప్పుడు కూడా అదే టీమ్ ఉంది. నగర పోలీస్ కమిషనర్ మాత్రమే మారారు. గత ఏడాది పోలీసుల కారణంగానే దర్శనాల్లో గందరగోళం ఏర్పడింది. ట్రాఫిక్ నిలిచిపోయింది. దేవదాయ శాఖ సిబ్బందిని విధులు నిర్వహించనీయలేదు. గత ఏడాది జరిగిన పొరపాట్లపై తాజాగా నాలుగు రోజుల క్రితం జరిగిన సమావేశంలో సమీక్షించపోవడం, అటువంటివి పునరావృతం కాకుండా చూడాలని జిల్లా ఉన్నతాధికారులు చెప్పకపోవడంపై అధికారులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. పోలీసులే దగ్గరుండి అంతా చూసుకోవాలని చెప్పడాన్ని తప్పుబడుతున్నారు.

వైసీపీ దుర్మార్గ పాలనకు చరమగీతం పాడాలి

ఉత్తర బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 14: వైసీపీ దుర్మార్గ పాలన నుంచి ప్రజలను కాపాడేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఉత్తర బీజేపీ అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు కోరారు. గ్రేటర్ 44వ వార్డు అబిద్‌నగర్ పార్కులో ఆదివారం వాకర్స్‌ను కలిసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. వైసీపీ ప్రభుత్వ అరాచకాలతో ప్రజలంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అవన్నీ తొలగిపోవాలంటే ప్రధానిగా మోదీ, ముఖ్యమంత్రిగా చంద్రబాబు పదవులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అక్కయ్యపాలెం బీజేపీ మండల అధ్యక్షురాలు మళ్ళ లక్ష్మి, 44వ వార్డు అధ్యక్షుడు పి.రఘునాథ్, టీడీపీ, బీజేపీ నాయకులు కొయిలాడ వెంకటేష్, కాళ్ళ గౌరీశంకర్‌నాయుడు, గారపాటి సతీష్, మళ్ళ చిన్న లక్ష్మి, గురుగోవింద్ సింగ్, గొంప ధర్మారావు, నమ్మి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


వాకర్స్‌తో మాట్లాడుతున్న విష్ణుకుమార్‌రాజు

45వ వార్డులో ఎన్నికల కార్యాలయం ప్రారంభం

అక్కయ్యపాలెం: వైసీపీ పాలనలో ప్రజలు కష్టాలు పడ్డారని ఉత్తర బీజేపీ అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు అన్నారు. గ్రేటర్ 45వ వార్డు నరసింహనగర్ టీడీపీ అధ్యక్షుడు భరణికాన రాజు ఆధ్వర్యంలో ఎన్నికల కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. నిత్యావసర సరకుల ధరలతో పాటు గ్యాస్ ధర విపరీతంగా పెరిగిపోయిందని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి వైసీపీకి చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాలనాయుడు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పలిశెట్టి అప్పన్న, గొలగాని సౌజన్య, ఆవాల నారాయణస్వామి, బొడ్డేటి మోహన్, నమ్మి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'అమర్ కుటుంబానికి అండగా ఉంటాం'

మహారాణిపేట, ఏప్రిల్ 15: ఆరిలోవ ప్రాంతంలో హత్యకు గురైన అమర్ కుటుంబానికి అండగా ఉండి వారి పిల్లల చదువు బాధ్యతలను తాను స్వీకరిస్తానని ఉపకార చారిటబుల్ ట్రసు అధినేత కంచర్ల అచ్యుతరావు తెలిపారు. ఇటీవల ఆరిలోవ ప్రాంతంలో అమర్ హత్యకు గురయ్యారు ఈ మేరకు ఆదివారం కేజీహెచ్ నుంచి ప్రారంభమైన అమర్ అంతిమయాత్రలో అచ్యుతరావు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన ట్రస్టు ద్వారా కుటుంబాన్ని పూర్తిస్థాయి లో ఆదుకుంటానన్నారు. అమర్ పిల్లలు ఎంతవరకు చదువుకుంటే అంతవరకు తానే బాధ్యత స్వీకరిస్తానని ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులకు హామీ ఇచ్చారు.

గాన మాధుర్యంతో పాటకు ప్రాణం పోస్తున్న గాయకులు

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 14: తమ గాన మాధుర్యంతో గాయకులు పాటకు ప్రాణం పోస్తున్నారని విశ్రాంత వైస్ చాన్సలర్ ఆచార్య వి.వీరయ్య అన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సంగం ఆఫీస్ జంక్షన్‌లోని స్వరాలయ సింగింగ్ స్టూడియోలో వివిధ జిల్లాలకు చెందిన గాయకులతో రాగాల పల్లకి 'కలిసి పాడుదాం రా' పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీరయ్య మాట్లాడుతూ సంగీతం, సాహిత్యం మనిషికి ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని, స్ఫూర్తిని కలిగిస్తుందన్నారు. రచయిత కె.మురళీమోహన్‌రాజు మాట్లాడుతూ వర్ధమాన గాయకులు ఒక చోట చేరి తమ ప్రతిభను ప్రదర్శించడం శుభపరిణామమని చెప్పారు. వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను మెరుగు పరుచుకోవాలని కోరారు. అనంతరం షీల్డ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య ఈవెంట్ అధినేత కూనా అనిల్‌కుమార్, గాయకులు కృష్ణవేణి, రాహుల్‌బాబు, లక్ష్మణ్‌రాజు, గాయకులు పాల్గొన్నారు.


బహుమతులు అందుకున్న గాయకులతో నిర్వాహకులు

రాముడి కల్యాణానికి ముత్యాల తలంబ్రాలు బహూకరణ

జగదాంబ కూడలి, ఏప్రిల్ 14: కనకమహాలక్ష్మి అమ్మవారి దత్తత దేవాలయం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి రోజున సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ కల్యా ణంలో తలంబ్రాలుగా వినియోగించేందుకు ప్రాదేశిక మార్వాడీ సమ్మేళన్ రాష్ట్ర కార్యదర్శి పొటేశ్వర్ పురోహిత్ దంపతులు, లక్ష్మీశ్రీ బాల వెంకటరమణబాబు దంపతులు కేజీన్నర ముత్యాలను సమకూర్చారు. వాటిని ఆదివారం దేవాలయ సహాయ కార్యనిర్వహణాధికారి రాంబాబుకు అంద జేశారు. ఈనెల 17న కల్యాణ మహోత్సవాన్ని భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు, దేవదాయ శాఖ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి.


ఆలయ అధికారులకు ముత్యాలను అందిస్తున్న దాతలు

మెగాస్టార్ చిరంజీవి ఆశీస్సులున్నాయి : సీఎం రమేశ్

సింహాచలం, ఏప్రిల్ 14: ప్రముఖ సినీ నటుడు చిరంజీవి ఆశీస్సులు తనకు ఉన్నాయని అనకాపల్లి ఎంపీ బీజేపీ అభ్యర్థి సీఎం రమేశ్ అన్నారు. శనివారం ఆయన్ను స్వయంగా కలిసి మాట్లాడినట్టు చెప్పారు. పెందుర్తి అసెంబ్లీ స్థానానికి జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న పంచకర్ల రమేష్‌బాబుతో కలిసి ఆయన ఆదివారం సింహాచలం తొలి పావంచా వద్ద సింహాద్రినాథుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పెందుర్తిలో పంచకర్ల రమేశ్‌బాబుతో పాటు అనకాపల్లి పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లోనూ తప్పకుండా విజయం సాధిస్తారని చిరంజీవి ఆశీర్వదించారన్నారు. పంచకర్ల రమేశ్‌బాబు మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఎన్‌డీఏ కూటమి 400 సీట్లు సాధించడం ఖాయమని, రాష్ట్రంలో కూటమికి 125కు పైగా సీట్లు వస్తాయని తెలిపారు. చంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. అనంతరం ప్రచార రథంపై సింహాచలం నుంచి పెందుర్తి వైపు ర్యాలీ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పీవీ నరసింహం, బల్ల శ్రీనివాసరావు, రాపర్తి కన్నా, తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న అనకాపల్లి ఎంపీ బీజేపీ అభ్యర్థి సీఎం రమేశ్, పక్కన పెందుర్తి అసెంబ్లీ జనసేన అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు



పార్టీలో చేరిన వారితో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



సంగివలస ఆలయంలో పూజలు చేస్తున్న గంటా శ్రీనివాసరావు, కోరాడ రాజబాబు

చంద్రబాబు పాలనతోనే రాష్ట్రానికి భవిత


భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు

తగరపువలస / భీమునిపట్నం, ఏప్రిల్ 14 : చంద్రబాబు పాలనతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు అని ఆ పార్టీ భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన తగరపువలస,చిట్టివలసలో ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ఏ వర్గానికి కూడా సంతృప్తి లేకుండా పాలన సాగించిందన్నారు.దౌర్జన్యాలు కుంభకోణాలు, భూకబ్జాలతో ఆ పార్టీ నాయకులు మునిగి తేలుతున్నారని విమర్శించారు. చంద్రబాబుకు ఎంతో విజన్ ఉందని, రానున్న కాలంలో రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు, విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి పిట్ట సురేష్, 1, 2 వార్డులకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు అనుబంధ సంఘాల నాయకులు, బీజేపీ నియోజకవర్గ కన్వీనరు కంటుభుక్త రామానాయుడు, జనసేన నాయకురాలు భువనేశ్వరి పాల్గొన్నారు.

కాగా తగరపువలస ప్రజలు గంటాకు ఘన స్వాగతం పలికారు.తొలుత ఆయన తగరపువలస జంక్షన్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం భారీ ఊరేగింపుతో బాలాజీనగర్, బంగ్లామెట్టకు వెళ్లి అక్కడ బహిరంగ సభల్లో పాల్గొన్నారు.

టీడీపీలో పలువురి చేరిక

సాగర్‌నగర్/ఎండాడ/భీమునిపట్నం : ఎండాడ, సాగర్ నగర్, గొల్లలపాలెం ప్రాంతాలకు చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. ఎంవీపీ కాలనీలోని తన నివాసంలో గంటా వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అప్పలనాయుడు, నరేంద్రకుమార్, సన్యాసినాయుడు, చెట్టుపల్లి గోపి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.



పెదవాల్తేరులో జరిగిన సిద్ధం సభలో మాట్లాడుతున్న ఎంవీవీ సత్యనారాయణ

మంచి జరిగితేనే ఓటు వేయండి : ఎంవీవీ

పెదవాల్తేరు/ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 14 : వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలకు మంచి జరిగిందని భావిస్తేనే తమకు ఓటు వేయాలని వైసీపీ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఆదివారం రాత్రి 19వ వార్డు పెదజాలారిపేటలో వైసీపీ నాయకుడు జీవీ రామచంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన సిద్ధం సభలో ఆయన మాట్లాడారు. 19వ వార్డులో కోట్లాది రూపాయలతో పనులు చేశామన్నారు. ముఖ్యంగా రోడ్లు,డ్రైనేజీలు, తాగునీటి వసతి పనులు చేపట్టామన్నారు. చంద్రబాబు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా ఓటమి తప్పదన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కాగా అంతకముందు ఆయన వార్డులోని పెదజాలారిపేట, వాసవానిపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం వాసవానిపాలెంలో స్థానికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పీవీ నారాయణ, వార్డు ఇన్‌చార్జి సూరడా వెంకట లక్ష్మీ దాస్, అల్లంపల్లి రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు అంబేడ్కర్

పెదవాల్తేరు : భారత రాజ్యాంగ స్ఫూర్తి దాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఆయన లాసన్స్‌బే కాలనీలోని తన కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేడ్కర్ సంస్కరణలకు ఆద్యుడని, దళితుల సంక్షేమం కోసం ఎన్నో పోరాటాలు చేశారని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జగన్ పాలన ద్వారా అంబేడ్కర్ ఆశయాలు నెరవేరుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చంద్ర, నాయకులు జీవీ రామచంద్రరావు, చొక్కర శేఖర్, ఎన్. భాషా, వాసుపల్లి ఎల్లాజీ, సురేష్ పాల్గొన్నారు.



నూకరాజును పరామర్శిస్తున్న శ్రీభరత్

నూకరాజుకు శ్రీభరత్ పరామర్శ

భీమునిపట్నం, ఏప్రిల్ 14 : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అస్వస్థతతో నగరంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో వారం రోజులుగా చికిత్స పొందుతున్నారు. ఈవిషయం తెలుసుకున్న టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ ఆదివారం ఆస్పత్రికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, తదితరులు కూడా ఆస్పత్రికి వెళ్లి నూకరాజును పరామర్శించారు.

గంటాకు మద్దతుగా ప్రచారం

కొమ్మాది, ఏప్రిల్ 14 : పేదల జీవితాల్లో వెలుగులు నిండాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని ఆ పార్టీ భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ అన్నారు. ఆదివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి పీఎంపాలెం షిప్ యార్డు లేఅవుట్‌లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాసరావును, ఎంపీగా శ్రీభరత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు గరె గురునాథ్, వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు సత్యనారాయణ, జనసేన అధ్యక్షుడు సంతోష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

15వ వార్డులో వెలగపూడికి మద్దతుగా...

వెంకోజీపాలెం : వచ్చే ఎన్నికల్లో తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబును తిరిగి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ 15వ వార్డు అధ్యక్షుడు బుగత సత్యనారాయణ కోరారు. ఆదివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మళ్ల రవికుమార్, జి. అప్పన్న, ఆర్. నూకరాజు, కర్రి గౌరీ, వరలక్ష్మి, వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు పరికరాలు వితరణ

కొమ్మాది, ఏప్రిల్ 14 : రిక్షా కాలనీలోని అంబేడ్కర్ గురుకుల ప్రతిభా పాఠశాలకు స్థానిక ఎస్‌బీఐ పలు పరికరాలను ఆదివారం వితరణగా అందజేసింది. అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని పాఠశాలకు సౌండ్ సిస్టమ్, బీరువాలు, 16 కుర్చీలు, చార్జింగ్ ట్యూబ్ లైట్లు, డైనింగ్ టేబుల్‌కు స్టీల్ ట్రాలీ ఇచ్చారు. కాగా అంతకుముందు పాఠశాలలో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఎస్‌బీఐ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు ఫణికొండలరావు,గురుకులాల ఉమ్మడి విశాఖ జిల్లా సమన్వయకర్త రూపవతి, తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అలాగే విద్యుత్ శాఖలో ఏఈగా పనిచేసిన బోని సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన భార్య పదో తరగతి, ఇంటర్‌లో టాపర్‌గా నిలిచిన బాలికలకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టి. నాగమణి, ఎస్‌బీఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రమణ, వైస్ ప్రిన్సిపాల్ నవనీతా వాణి, తదితరులు పాల్గొన్నారు.



మజ్జివలసలో జరిగిన సిద్ధం సభలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

భీమిలి అభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం (రూరల్), ఏప్రిల్ 14 : భీమిలి పట్టణాభివృద్ధి వైసీపీతోనే సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చాక విశాఖ రాజధాని కావడంతో పాటు భీమిలికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ఆదివారం మజ్జివలసలో నిర్వహించిన సిద్ధం సభలో ఆయన మాట్లాడారు. జగన్ పాలనలో సంక్షేమ పథకాలు గడపగడపకు అందాయని చెప్పారు. రానున్న కాలంలో ఈ ప్రాంతానికి ఎన్నో పరిశ్రమలు వస్తాయని, వాటిద్వారా ఎంతోమంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ఒక కుటుంబం వంటిదని, చిన్న చిన్న పొరపాట్లు ఉన్నా.. సర్దుకుని పోవాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థ వల్ల ఇన్నాళ్లు పింఛన్ల పంపిణీకి ఎటువంటి ఇబ్బంది లేదని, కానీ టీడీపీ చేసిన కుట్ర వల్ల ఈ మూడు నెలలు పింఛన్లు సకాలంలో అందక వృద్ధులు ఇబ్బందులు పడతారని తెలిపారు. వైసీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో కులం, పార్టీ, వర్గం వంటి బేధాలు లేకుండా అన్ని వర్గాలకు సమ న్యాయం జరిగిందన్నారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో దోచుకున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం పరిశీలకుడు బాలరాజు, ఎంపీపీ డి. సూర్యనారాయణరాజు, సీనియర్ నాయకులు దాట్ల ప్రసాదరాజు, యువజన విభాగం అధ్యక్షుడు ఎం. శివ నందీష్, తదితరులు పాల్గొన్నారు. కాగా సమావేశానికి ముందు పలు ప్రాంతాల నుంచి బైక్ ర్యాలీలు నిర్వహించారు. సింగనబంద పరిసర గ్రామాల నుంచి భారీ ర్యాలీ జరిపారు.



ఎన్నికల్లో ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్న వైవీ సుబ్బారెడ్డి

17న సీతారాముల కల్యాణం

సింహాచలం/ఎండాడ, ఏప్రిల్ 14 : సింహగిరిపై ఈనెల 17న సీతారాముల కల్యాణం నిర్వహించనున్నట్టు ఈఓ శ్రీనివాసమూర్తి తెలిపారు. ఆదివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. సింహగిరిపై గంగధార సమీపంలోని సీతారామస్వామి ఆలయంలో, అలాగే ప్రధాన రాజగోపురానికి సమీపంలోని కాశీవిశ్వేశ్వరస్వామి పంచాయతన ఆలయంలోను సీతారాముల కల్యాణం జరుగుతుందన్నారు. అలాగే ఎండాడ కోదండ రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నామని ఎండాడ ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మాదు రాజు తెలిపారు.



లాసన్స్ బే కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంవీవీ

కొండవాలు ప్రాంతంలో అర్హులకు పట్టాలు

» తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు » పలు వార్డుల్లో ప్రచారం

ఆరిలోవ, ఏప్రిల్ 14 : టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కొండవాలు ప్రాంతంలో నివసిస్తున్న వారికి ఉచితంగా ఇళ్ల పట్టాలు అందిస్తామని తూర్పు టీడీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హామీ ఇచ్చారు. ఆదివారం ఆయన 9వ వార్డు ఇన్‌చార్జి బుడుమూరు గోవింద్ ఆధ్వర్యంలో హనుమంతవాక జంక్షన్ కొండవాలు ప్రాంతం నుంచి పెదగదిలి జంక్షన్ వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు సీఎం అయిన వెంటనే కొండవాలు ప్రాంతంలో ఉంటున్న వారికి ఉచితంగా ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పారు. అలాగే పైలట్ వాటర్ సిస్టమ్ ద్వారా ఇంటింటికి తాగునీరు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్‌కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, బుడుమూరు గోవింద్, 12వ వార్డు ఇన్‌చార్జి ఒమ్మి అప్పలరాజు, ఒమ్మి పోలారావు, ఏడువాక సన్యాసిరావు, గాడి సత్యం, పోతిన భరత్, ధర్మారావు, బసవ దేవుడు, దువ్వి తాతారావు వెంకటరావు పాల్గొన్నారు. కాగా 12వ వార్డు పెదగదిలి జంక్షన్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పూలమాల వేసి నివాళి అర్పించారు.



కొండవాలు ప్రాంతంలో స్థానికులతో వెలగపూడి

జూ ఆదాయం రూ. 2.25 లక్షలు

ఆరిలోవ, ఏప్రిల్ 14 : నగరంలోని జూపార్కుకు ఆదివారం సందర్శకుల తాకిడి పెరిగింది. సుమారు రెండు వేల ఏడు వందల మంది పర్యాటకులు జూకు రాగా వారి నుంచి రూ. 2. 25 లక్షల మేర ఆదాయం సమకూరినట్టు జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారీయా తెలిపారు.

సినిమా గైడ్

- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** గోకుల్, శ్రీకన్య, మౌర్య (గోపాలపట్నం) హెవెన్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అరుణ (పెదగంట్యాడ), దుర్గ (మధురవాడ)
- **లవ్ గురు :** శారద, సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక),
- **శ్రీరంగనీతులు :** కిన్నెర, శ్రీ నరసింహ (గోపాలపట్నం),
- **ది ఫ్యామిలీ స్టార్ :** మెలోడి, సంగం, కామేశ్వరి, ఊర్వశి (కంచరపాలెం), శ్రీకన్య-1, హెవెన్, సీతారామయ్య (పరవాడ), సప్తగిరి (తగరపువలస), నటరాజ్-2 (పెందుర్తి),
- **టిల్లు స్క్వేర్ :** జగదాంబ, శరత్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి,
- **భరతనాట్యం :** రమాదేవి, లక్ష్మీకాంత్ (గాజువాక), తాతా (తగరపువలస), సుకన్య (గోపాలపట్నం)
- **ప్రేమలు :** వెంకటేశ్వర, లీలామహల్

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 22, టమాటా 18, వంకాయలు (తెలుపు) 22, వంకాయలు (నలుపు) 22, బెండకాయలు 26, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 30, బీరకాయలు 36, ఆనపకాయలు 14, కాలీఫ్లవర్ 26, క్యాబేజ్ 26, క్యారెట్ 30, దొండకాయలు 20, బంగాళా దుంపలు 27, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 30, అల్లం (పాతది) 155, బరబటి 26, ముల్లంగి 16,నిమ్మకాయలు (కిలో) 90, గోరుచిక్కుడు 28, దోస కాయలు 14, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 50, ఆగాకర 110, పొటల్స్ 68, కీరదోస 20, కాప్సికమ్ 60, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 30, చిలగడదుంపలు 30, కంద 60, దేముడు చిక్కుడు 62, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 45, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	419
విజయనగరం	423
శ్రీకాకుళం	423

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	110
ఫారం ధర	--	130
విత్ స్కిన్	--	230
స్కిన్‌లెస్	--	240

మరికొన్ని సిటీ వార్తలు | పేజీ[లో..



ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న పోతిన నగేష్

నాయుడుబాబు సేవలు చిరస్మరణీయం

మధురవాడ, ఏప్రిల్ 14 : మధురవాడ పరిసర ప్రాంతాల అభివృద్ధితో పాటు పేదలకు పోతిన నాయుడుబాబు చేసిన సేవలు చిరస్మరణీయమని వక్తలు కొనియాడారు. పీఎంపాలెంకు చెందిన పోతిన నగేష్ తన తండ్రి పోతిన నాయుడుబాబు జ్ఞాపకార్థం మిథిలాపురి వుడాకాలనీలో ఉన్న టీఓఆర్ గురువులతో నడుస్తున్న ఎస్.ఎఫ్.ఎస్ చర్చికి బోరు బావి వేయించి, రూ.4 లక్షలతో ఆర్వో ప్లాంటు, కూలర్ ఏర్పాటు చేశారు. ఆదివారం ఆయన ఈ ప్లాంటును తన సతీమణి హాసినితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఎన్‌బీ అధినేత నగేష్ మాట్లాడుతూ తన తండ్రి నాయుడు బాబు చేసిన సేవలు ప్రజలు ఇప్పటికీ చెప్పుకుంటున్నారని, ఆయన బాటలోనే తాను కూడా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఎస్ చర్చి నిర్వాహకులు నగేష్ దంపతులను ఘనంగా సత్కరించారు.

వసతి గృహాలు పునఃప్రారంభం

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 14 : ఎంవీపీ కాలనీ, చినగదిలిలో విద్యా వసతి వికాసంలో భాగంగా ఆధునికీకరించిన వసతి గృహాలను కలెక్టర్ మల్లికార్జున ఆదివారం పునఃప్రారంభించారు. సుమారు 550 మంది విద్యార్థులు ఉంటున్న ఈ వసతి గృహాలు పూర్తిగా శిథిలం కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ నేపథ్యంలో రూ. 1.10 కోట్ల సీఎస్ఆర్. నిధులతో వీటిని ఆధునికీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత 18 నెలల్లో రూ. 4.77 కోట్లతో ఆరు సాంఘిక సంక్షేమ, ఐదు వెనుకబడిన తరగతుల సంక్షేమ, ఒక గిరిజన సంక్షేమ వసతి గృహాలకు మౌలిక వసతులు కల్పించినట్టు చెప్పారు.

'వేసవిలో పశుపక్ష్యాదులను కాపాడుదాం'

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 14 : వేసవిలో పశువులు, పక్షులకు నీరు, ఆహారం అందించి కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని గ్రీన్ క్లైమేట్ బృందం పేర్కొంది. ఆదివారం బృంద సభ్యులు ఎంవీపీ కాలనీలో పశుపక్ష్యాదుల సంరక్షణపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి జేవీ రత్నం మాట్లాడుతూ పక్షుల కోసం ప్రతిఒక్కరూ తమ ఇంటిపై నీటిని అందుబాటులో ఉంచాలని కోరారు. అలాగే తగిన ఆహారం కూడా అందుబాటులో ఉంచాలన్నారు. ఇంటి ముందు లేదా, వీధుల్లో నీటిని, ఆహారాన్ని ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

వాడవాడలా అంబేడ్కర్ జయంతి

భీమునిపట్నం, ఏప్రిల్ 14 : తూర్పు, భీమిలి నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. భీమిలిలోని డైట్ సెంటర్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు మారోజు సంజీవ్‌కుమార్, గండిబోయిన పోలిరాజు, కాసరపు ఎల్లాజి, కంచర్ల కామేష్, పైడిపల్లి నర్సింగరావు, మట్టా కొండ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనపర్తి సూర్యప్రకాష్, ముక్కి కృష్ణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అంబేడ్కర్ కాలనీలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర దళిత నాయకుడు బాగం గోపాలరావు అంజలి ఘటించారు.ఆదర్శ హిందీ ప్రేమి మండలి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వున్న అంబేడ్కర్ విగ్రహానికి ఆ సంస్థ అధ్యక్షుడు కృష్ణారావు పూలమాల వేసి నివాళి అర్పించారు. భీమిలి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనూ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియరు సివిల్ జడ్జి కోర్టు మేజిస్ట్రేట్ నాగేశ్వరరావు, బార్ అసోసియేషన్ కార్యదర్శి ఎన్. సూరిబాబు, కోశాధికారి సునీల్, ఉపాధ్యక్షుడు మంజుల, సీనియరు న్యాయవాదులు పాత్రుడు, భరద్వాజ్, కె. మురళీకృష్ణ, బి. ఈశ్వరరావు పాల్గొన్నారు.



జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న అధికారులు

భీమునిపట్నం (రూరల్) : అన్నవరంలో దళిత కులాల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. సమితి కన్వీనరు సామంతుల సత్తిరాజు ఆధ్వర్యంలో పలువురు అంబేడ్కర్‌విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎం. లక్ష్మణరావు, నాయకులు కోనాడ నూకరాజు, ఉమ్మిడి అప్పన్న, బోని సూరిబాబు పాల్గొన్నారు.తాళ్లవలస అనాథ బాలికల శరణాలయంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి బాలలకు పంపిణీ చేశారు.

తగరపువలస : స్థానిక సీపీఐ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు అల్లు బాబూరావు, తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోర అప్పలరాజు, అప్పలసూరి, మావూరి వీర్రాజు, చిల్ల నరసింహులు, అల్లం గోవింద, ఎం. రామారావు, రామ్ పైడి, తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని గీతం ఈఈఈ ప్రొఫెసర్ శ్రీనివాసరావు అన్నారు. పీఎం పాలెం బాబా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణ సత్యనారాయణ, కళాశాల కార్యదర్శి కె. శ్రీలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సింహాచలం : సింహాచలం దేవస్థానం ఈఓ కార్యాలయంలోను, పాత అడివివరంలోని అంబేడ్కర్ కాలనీలోనూ అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా 98వ వార్డు కార్పొరేటర్ నరసింహం, నవయువ దళిత సంఘం సభ్యులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.

పద్మనాభం (రూరల్) : బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ అని భీమిలి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గొర్రిపాటి పెద ఎర్రినాయుడు అన్నారు. అనంతవరంలోని ఎస్సీ కాలనీలో ఆయన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటలక్ష్మి, వార్డు సభ్యులు ఎస్. రమణమ్మ, వెంకటరావు, అప్పల సూర్యనారాయణ, తాతాజీ పాల్గొన్నారు.

మధురవాడ : అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిస్తామని ఏడో వార్డు టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కలివేల్సు సూరిబాబు (బుజ్జి) అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా మల్లయ్యపాలెంలో అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. అలాగే మధురవాడ పౌర సంక్షేమ సంఘం, సీపీఐ ఆధ్వర్యంలోనూ పలుచోట్ల అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

ఎండాడ/సాగర్ నగర్ : ఎండాడ ఎస్సీ కాలనీ సామాజిక భవనంలోనూ వేడుకలు జరిగాయి. అంబేడ్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ఐఎన్ఎల్ (వైజాగ్ స్టీల్) చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. కరుణరాజు, జీవీఎంసీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ ఎన్. కిషోర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే గీతం వర్సిటీలోని స్కూల్ ఆఫ్ లా ఆవరణలోనూ అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీతం ప్రో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమరావు, స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ ప్రొఫెసర్ అనితారావు పాల్గొన్నారు.

వెంకోజీపాలెం/ఆరిలోవ : హెచ్‌బీ కాలనీలోని డీసీఐ ప్రధాన కార్యాలయం, ఏయూ, జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోనూ అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కమిషనర్ సాయికాంత్ వర్మ, అదనపు కమిషనర్ విశ్వనాథన్, తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆరిలోవలోని జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో డీఈఓ ఎల్. చంద్రకళ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

సిరిపురం : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ వీఎంఆర్డీఏ కార్యదర్శి దాట్ల కీర్తి అన్నారు. సిరిపురంలోని వీఎంఆర్డీఏ భవన్‌లో జరిగిన వేడుకల్లో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ భవానీ శంకర్, డీఎఫ్ఓ శాంతిస్వరూప్, పరిపాలన అధికారులు నాగభూషణం, కార్తీక పాల్గొన్నారు.

పద్మనాభం : పద్మనాభం జంక్షన్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ రాంబాబు, వైస్ ఎంపీపీ రాజేశ్వరి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన అంబేడ్కర్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు.